# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం, 09 జూలై-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## ఆకాశానికి క్రూడాయిల్ ధరలు..!




## రైతన్నలకు అలర్ట్.. కేంద్రం తెచ్చిన కొత్త ప్లాన్

- తగ్గుతున్న వర్షపాత లోటు.. తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేక నిఘా!
- తగ్గిన సాగు.. 'ప్రత్యామ్నాయం' వైపు రైతన్న అడుగులు క్షేత్రస్థాయిలో 'ఖేత్ బచావో అభియాన్':
- విత్తన నిల్వలు రెడీ.. 'బీమా'తో ఆర్థిక రక్షణ!
- 'ఎల్ నినో మానిటరింగ్ సెల్'తో నిరంతర నిఘా

మిగతా 4లో..

### ప్రపంచ బ్యాంక్ గుర్తింపు కేసీఆర్

# పరిపాలనా దక్షతకు నిదర్శనం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూలై 08 :** తెలంగాణను 'ఎగువ మధ్య-ఆదాయ' ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ బ్యాంక్ గుర్తించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక నాయకత్వానికి, పరిపాలనా దక్షతకు దక్కిన అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరల్డ్ బ్యాంక్ తాజా గుర్తింపును కేటీఆర్ ప్రస్తావిస్తూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 5,407 అమెరికన్ డాలర్ల తలసరి ఆదాయంతో తెలంగాణ ప్రపంచ బ్యాంక్ ఎగువ మధ్య-ఆదాయ కేటగిరీలో చేరిందని, ఈ మైలురాయిని సాధించిన ఐదు భారతీయ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో తెలంగాణ సాధించిన అసాధారణ ఆర్థిక పరివర్తనకు ఈ విశేష విజయమే అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ఆర్థిక పరివర్తనను ప్రపంచ బ్యాంకు సైతం ధృవీకరించడం కేవలం ఒక గణాంక విజయం మాత్రమే కాదని, కేసీఆర్ దార్శనికత, నిబద్ధత, పాలనా నమూనాకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు



## కాళేశ్వరం అంశంపై బీఆర్ఎస్‌పై

# సీఎం విమర్శలు

**హైదరాబాద్, జూలై 08 :** తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించిందని ఆరోపిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, అమలులో జరిగిన లోపాలపై మండిపడ్డారు. నీటి పారుదల శాఖ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన సీఎం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందని, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు నష్టపోయారని విమర్శించారు. హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టును ఎంతో ముందుచూపుతో నిర్మించారన్న వాదనలో వాస్తవం లేదన్నారు. ప్రాజెక్టు రూపకల్పనలో సాంకేతిక లోపాలు ఉన్నాయని, వరదల

మిగతా 3లో..

## మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదు..



### రేవంత్ రెడ్డివి చిల్లర మాటలు : హరీశ్ రావు

**హైదరాబాద్, జూలై 08 :** మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ విషయమై తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మేడిగడ్డ నుండి 160 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు.పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ

మిగతా 3లో..

## ఇరాన్‌పై రాత్రికి భారీ దాడులు చేస్తాం..



- అవసరమైతే పౌర నివాసాలపై కూడా.. ట్రంప్ హెచ్చరిక

2లో..



# అర్వపల్లిలో తీవ్ర ఉద్రిక్తత!

### కర్రలు, రాళ్లతో కాంగ్రెస్ నేతల కొట్లాట..

వివరాలు 2లో..

సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ అంతర్గత వర్గవిభేదాలతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వర్గాల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో పరస్పరం దాడు లకు తెగబడ్డారు. ఇరువర్గాల కాంగ్రెస్ నాయకులు పలు వాహనాలను ధ్వంసం చేశారు. స్థానికుల సమా చారంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని అడ్డుకునేందుకు లాఠీ ఛార్జ్ కూడా చేశారు. ఈ గొడవ లో పలువురు కాంగ్రెస్ నాయకు లకు, పోలీసులకు గాయాలయ్యాయి.

## మళ్లీ తారాస్థాయికి అమెరికా-ఇరాన్

# ఉద్రిక్తతలు..

- భగ్గుమన్న ముడి చమురు ధరలు




**అమెరికా, జూలై 08 :** అమెరికా, ఇరాన్దే శాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరాయి. దాంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇక ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేయడంతో ఇవాళ చమురు ధరలు ఆరు శాతానికిపైగా ఎగబాకాయి. పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది.అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్

మిగతా 3లో..

## శ్రీనిధి రుణాల పంపిణీ, రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మన శ్రీనిధి యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలి..
- రుణాల దుర్వినియోగం, మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

వివరాలు 2లో..

# ఆసక్తికరంగా తెలంగాణ రాజకీయాలు

### కేసీఆర్ కు రేవంత్ ఓపెన్ ఆఫర్ - ఇలా చేస్తే, మూడేళ్లు మీకే అప్పగిస్తాం..!!




**హైదరాబాద్, జూలై 08 :** తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ వ్యూహం మార్చారు. తన పార్టీ నేతలను అప్రమత్తం చేస్తూనే... ప్రత్యర్థి పార్టీల పై గురి పెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైనా బీఆర్ఎస్ నేతలను మరోసారి టార్గెట్ చేసారు. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు స్పందనగా సీఎం రేవంత్ ఇదే అంశం పై మాజీ సీఎం కేసీఆర్ కు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. అసెంబ్లీకి వచ్చి ప్రాజెక్టు పైన కన్విన్స్ చేస్తూ మూడేళ్లు బ్యారేజ్ లు అప్పగిస్తానని ప్రకటించారు. దీంతో, ఇప్పుడు కేసీఆర్ స్పందన ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్ నేతల పైన సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు త్రయం ఆర్థిక ఉగ్రవాదులని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హాయంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. రూ.38 వేల కోట్లతో పూర్తికావాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.1.21 లక్షల కోట్లకు చేర్చారని విమర్శించారు. రూ.1.02 లక్షల కోట్ల చెల్లింపులు చేసిన తర్వాత ప్రారంభించిన

వివరాలు 3లో..

# రాజీనామాకు సిద్ధం

### సీఎం రేవంత్‌కు హరీశ్ సవాల్..!!



**హైదరాబాద్, జూలై 08 :** మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్వహణ పైన మండపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అని ఫైర్ అయ్యారు. ఇదే సమయంలో రేవంత్ కు సవాల్ చేసారు. మాజీ మంత్రి హరీష్ కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఆసక్తికర విశ్లేషణ చేసారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ(చీఐూూ) సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోయాయని, దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని హరీష్ ఫైర్ అయ్యారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అని వ్యాఖ్యానించారు. రేవంత్ తాజాగా

మిగతా 3లో..

## రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు..

- కన్నెపల్లి పంప్ హౌస్ వెంటనే ప్రారంభించాలి..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

3లో..



## ఫీజు రీయంబర్స్‌మెంట్ రద్దు చేస్తే

# కాంగ్రెస్ సర్కార్ పీఠాలు కూలుతయ్

- బీసీ సంఘాల నేతల హెచ్చరిక

2లో..



BALAGAM

balagamtv100@gmail.com

# నీట్ యూజీ 2027లో భారీ మార్పులు..




హైదరాబాద్, జూలై 08 : ఈ ఏడాది జరిగిన నీట్ యూజీ పరీక్ష ఎంతటి వివాదం సృష్టించిందో తెలిసిందే. పరీక్షా పత్రం లీక్ కావడం, దీంతో పరీక్ష రద్దు కావడం, మళ్లీ నిర్వహించడం, విద్యార్థుల ఆత్మహత్యలు, ఆందోళనలు, రాజకీయ విమర్శలు.. ఇలా నీట్ పరీక్ష చుట్టూ బోలెడు వివాదాలు నడిచాయి. కానీ, మొత్తానికి నీట్ రీ ఎగ్జామ్ జరిగింది. ఫలితాలు త్వరలోనే విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జరగబోయే నీట్ యూజీ 2027కు సంబంధించి కీలక మార్పులు జరగబోతున్నాయి. ఈ మేరకు నీట్ పరీక్ష నిర్వహించే 'ద నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీయే)' కొన్ని మార్పులు తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జరిగినట్లు లీకేజీలు జరగకుండా, విమర్శలకు తావులేకుండా ఈ పరీక్ష నిర్వహించాలని ఎన్‌టీయే లక్ష్యంగా పెట్టుకుంది. కొన్ని నివేదికల సమాచారం ప్రకారం.. వచ్చే ఏడాది పరీక్ష కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)గా జరగనుంది. అంటే పూర్తిగా కంప్యూటర్‌పైనే పరీక్ష నిర్వహిస్తారు. ఇలా నీట్ పరీక్ష నిర్వహించనుండటం ఇదే మొదటిసారి. అలాగే, ఇప్పట్లోలాగే ఒకేరోజు పరీక్ష కాకుండా కనీసం ఐదు లేదా ఆరు రోజుల పాటు పరీక్ష జరుగుతుంది. ఇటీవలి పరీక్షకు దాదాపు 23 లక్షల మంది హాజరయ్యారు. అందువల్ల ఐదు రోజులపాటు పరీక్ష నిర్వహిస్తే.. రోజుకు ఐదు లక్షల మంది వరకు హాజరవుతారు. పరీక్షా కేంద్రాలను కూడా తగ్గిస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5,000 కేంద్రాలలో పరీక్ష జరుగుతుంది. అయితే, ఇకపై 500 పట్టణాల్లో, 1,000 కేంద్రాలలో మాత్రమే పరీక్ష నిర్వహించాలని ఎన్‌టీయే భావిస్తోంది. అవి కూడా ఎక్కువ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే ఎగ్జామ్ నిర్వహించాలనే ఆలోచన చేస్తోంది. ఇందుకోసం ప్రభుత్వ విద్యాసంస్థలైన కేంద్రీయ విద్యాలయాలు, నవదోయ విద్యాలయాలు వంటి వాటిని వినియోగించుకుంటుంది. ప్రైవేటు సంస్థలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు అన్నింటిపై చర్చ జరుగుతోంది. వీటికి ప్రభుత్వ ఆమోదం లభిస్తే.. ఈ విధానంపై తుది నోటిఫికేషన్ వెలువడుతుంది. అంతేకాదు.. ఎన్‌టీయేలో వ్యవస్థాపక మార్పులకు కూడా సంస్థ సిద్ధమైంది. ఎన్‌టీయేలోకి 150 మంది సిబ్బందిని కూడా నియమించుకోబోతుంది. ఈ ఏడాది అక్టోబర్‌లోపు నియామకపు ప్రక్రియ పూర్తికానుంది.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ రద్దు చేస్తే కాంగ్రెస్ సర్కార్ పీఠాలు కూలుతయ్

## బీసీ సంఘాల నేతల హెచ్చరిక

హైదరాబాద్, జూలై 08 : నేడు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజు రీయంబర్స్‌మెంట్ సమస్య-భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ (బీసీ జేఏసీ చైర్మన్) బండారు దత్తాత్రేయ (హర్యానా మాజీ గవర్నర్), సిరికొండ మధుసూదనాచారి, ఎల్ రమణ (బీఆర్ఎస్) నెల్లికంటి సత్యం (సిపిఐ) నిజ్జన రమేష్ (టీజేఎస్) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..ఫీజు రియంబర్స్‌మెంట్ రద్దు చేసి కాంగ్రెస్ బీసీల ద్రోహానికి పాల్పడుతుందని, బీసీలకు అన్యాయం చేయాలని ఉద్దేశంతోనే రాష్ట్ర హైకోర్టులో ఫీజు రియంబర్స్‌మెంట్ కేసులో కనీసం అడ్వకేట్ జనరల్ హాజరు కాకుండా కావాలనే ఫీజుల రద్దుకు సంబంధించిన తీర్పు రావాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తలేదని ఈ విద్యా సంవత్సరం జరిగే ఇంజనీరింగ్ అడ్మిషన్లు ఉత్తీర్ణత అయిన 50వేల మంది బడుగు విద్యార్థులు ఇంజనీరింగ్ కౌన్సిల్ లో పాల్గొనలేదని ఆయన తెలిపారు, ఇటీవల ప్రపంచ బ్యాంక్ భారతదేశంలో మొదటి ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణ అని ప్రకటిస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఖజానా ఖాళీ అనడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు, 9 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వ స్పందించడం లేదని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల సత్తా ఏందో చూపించడానికి ఈనెల 20వ తేదీన హైదరాబాదులో విద్యార్థుల మిలియన్ మార్చ్ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవని, మూడు ట్రిలియన్ డాలర్ల ఆదాయం తెలంగాణ రాష్ట్రం సాధిస్తుందని ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పగా మాటలు చెబుతున్నాడని, వారు అనుకున్న మూడు ట్రీలియన్ ఆదాయం రావాలంటే మానవ వనరుల అభివృద్ధి జరగాలని మానవ వనరుల అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి స్వశక్తితో ఎదగాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఉన్నత చదువుకు ఆసరాగా ఫీజు రియంబర్స్‌మెంట్ అమలు చేసే బాధ్యత ఉండాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ అవినీతి విధానాల వలన రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం గంధరగోళంలోకి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



బీసీ ఉద్యమానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు..

బీఆర్ఎస్ శాసన సభ పక్ష నేత సిరికొండ మధుసూదన చారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల ఉన్నత విద్య పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యహ రిస్తుందని, తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగానైతే ఆంధ్ర పాలకుల మెడలు వంచామో అదే స్ఫూర్తితో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఫీజు రియంబర్స్‌మెంట్ సాధించుకోవాలని అందుకు బీఆర్ఎస్ పార్టీ బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని పదేపదే చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి తన మూడు రాష్ట్ర బడ్జెట్ లలో ఎవరెవరికి ఎంత ఇచ్చారో, ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా చెందుతుందని, విద్యార్థులు ఒకవైపు ఫీజులు బకాయిలు చెల్లించాలని ఒకవైపు ఉద్యమిస్తుంటే, ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వృధా చేస్తూ మూసి సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ అంటూ మోసం చేస్తుందని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యా సంస్థల బందుకు పిలుపునిచ్చాయని, ఆ బందుకు, బీసీ ఉద్యమాలకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. విద్యార్థుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అదే అదే విద్యార్థులు ఈ రోజు చదువుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం తగదని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ అ న్నారు. బీసీ విద్యార్థులు చేస్తున్న ఫీజు రియంబర్స్ మెంట్ పోరాటానికి తమ పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

# ఇరాన్‌పై ఈ రాత్రికి భారీ దాడులు చేస్తాం..



న్యూఢిల్లీ, జూలై 08 : అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి యుద్ధం మొదలైంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై బుధవారం రాత్రి భారీ దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. సైనిక చర్య కూడా తప్పదన్నారు. టర్కీలోని అంకారాలో జరుగుతున్న నాటో సదస్సులో పాల్గొన్న ట్రంప్.. ఇరాన్‌తో తాజాగా నెలకొన్న ఘర్షణ పరిస్థితులపై మాట్లాడారు. "గత రాత్రి ఇరాన్‌పై దాడి చేశాం. ఈ రోజు రాత్రి మరింత భారీ దాడికి దిగుతాం. ఒకవేళ ఇరాన్ చర్యలు ఇలాగే కొనసాగితే అక్కడి పౌర నిర్మాణాలపై కూడా విరుచుకుపడుతాం. ఖర్గ్ ఐలాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం. హోర్ముజ్ జలసంధిని మరోసారి దిగ్బంధిస్తాం. ఇరాన్ నౌకల్ని ధ్వంసం చేస్తాం" అంటూ ట్రంప్ హెచ్చరించారు. అంతకుముందు కూడా ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌తో కాల్పుల విరమణ ముగి సిందన్నారు. అంతేకాదు.. గతంలో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకు ంటున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో ఒప్పందానికి ఇక విలువ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ నేతలకు చిత్తశుద్ధి లేదన్నారు. వారు మోసగాళ్లు, అబద్ధాలకోరులు అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పటికే ఇరాన్‌పై జరిపిన దాడుల్లో 28 ఇరాన్ నౌకల్ని అమెరికా దళాలు ధ్వంసం చేశాయని ట్రంప్ తెలిపారు. ఈ రోజు ఇంకొన్ని నౌకల్ని లక్ష్యంగా చేసుకుంటామని, అవసరమైతే విద్యుత్ సదుపా యాలు, నీటి సదుపా యాలను లక్ష్యంగా చేసుకుంటా మని హెచ్చరిం చారు. కొద్ది రోజులుగా శాంతి నెలకొ న్న పశ్చిమాసి యాలో మరోసారి ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్, అమెరికా మధ్య మళ్లీ ఘర్షణ వాతావరణం తలెత్తింది. రెండు దేశాలు దాడులకు తెగబడ్డాయి. బహ్రెయిన్, కువైట్‌లోని అమెరికాకు చెందిన 85 బేస్‌లపై ఇరాన్ క్షిపణి దాడి చేసింది. దీనికి బదు లుగా హోర్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, నౌకలు, సముద్ర నిఘా వ్యవస్థలపై అమెరికా దాడి చేసింది. అయితే, అమెరికా బెదిరిం పుల కు తాము భయపడబోమని ఇరాన్ ప్రకటించింది.

# కర్ణాటక, ఏపీ రాష్ట్రాల అక్రమ ప్రాజెక్టులు వెంటనే ఆపాలి

## బీఆర్ఎస్ మాజీ మంత్రులు



మహబూబ్‌నగర్ జూలై 08 : : కర్ణాటకలోని రాజోలి బండ డైవర్షన్‌స్కీమ్‌ను బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు. మాజీ మంత్రులు డా. సి.లక్ష్మారెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, నరేందర్ రెడ్డి, జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులు రాజోలి బండను సందర్శించిన వారిలో ఉన్నారు. ఆర్డీఎస్ వద్ద కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు తుంగభద్ర జలాల దోపిడీకి చేపట్టిన అక్రమ ప్రాజెక్టులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నీటి వాటా కోల్పోతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైట్ కెనాల్ కట్టడానికి ప్రయత్నం చేసిందని ఆరోపించారు. గతంలో ఆర్డీఎస్ రైతుల కష్టాలు కేసీఆర్ పాదయాత్ర ద్వారా తెలుసుకున్నారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం తుమిళ్ల లిఫ్ట్ పూర్తి చేశారని పేర్కొన్నారు. తుంగభద్ర జలాల దోపిడీతో ఆర్డీఎస్ ఆయకట్టు ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాకే మొదటగా అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. కొడంగల్‌కు ఎన్‌వోసి కోసం ఏపీ, కర్ణాటక మిగతా ప్రాజెక్టులకు రేవంత్ ఎన్‌వోసీ ఇచ్చినట్లు సమాచారం తమకు ఉందని వెల్లడించారు. కొడంగల్ లిఫ్ట్ అనేది అనవసరమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. పనికి రాని ప్రాజెక్ట్ కోసం తెలంగాణ హక్కులను కోల్పోతున్నామని తెలిపారు. శ్రీశైలం వరకు నీళ్ల వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కండ్లు మూసుకొని కూర్చుందని,మంత్రుల బృందం ఒకసారి వచ్చి చూడాలని, మహబూబ్ నగర్ హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామని వివరించారు.

# తుమ్మిడిహట్టి అగ్రిమెంట్ బయటపెడితే నేను రాజీనామాకు రెడీ..

## రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్



హైదరాబాద్, జూలై 08 : తుమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తు పెంచడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నట్లు అగ్రిమెంట్ ఉందన్నవ్ కదా.. దమ్ముంటే ఒకవేళ అగ్రిమెంట్ ఉంటే బయటపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తుమ్మిడి హట్టి విషయంలో అగ్రిమెంట్ బైట పెడితే నేను రాజీనామాకి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో మీరు కనీసం తుమ్మడిహట్టి కోసం ఒక్కసారైనా మహారాష్ట్రకు పోయిన్రా.. రెండు సంవత్సరాల 7 నెలలు పూర్తయింది.. అది మీ కమిట్‌మెంట్‌కు నిదర్శనం.. మా నిజాయితీ ఇది. మేం గవర్నమెంట్ వచ్చిన కొత్తలోనే పోయినం. మరి మీరు ఈ రెండు సంవత్సరాల 7 నెలలు ఎందుకు పోలేదు. ఏం చేసిన్రని ప్రశ్నించారు. మాకు ప్రభుత్వం వచ్చిన నెల రోజులకే అపాయింట్మెంట్ ఇచ్చాడు.. మీరు కనీసం ప్రయత్నమైనా చేస్తున్నారా..? అని అడిగారు.

# అర్వపల్లి లో కాంగ్రెస్ వర్గాల ఘర్షణ..



- రాళ్లతో దాడులు చేసుకున్న ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేలు వర్గీయులు.. తీవ్ర ఉద్రిక్తత

హైదరాబాద్,అర్వపల్లి, జూలై 08 : సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు బయట పడ్డాయి. అర్వపల్లి మండల కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గాల కొట్టుకున్నాయి. దీంతో అర్వపల్లిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

ఇటీవల తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్ష ఎన్నికల్లో ఎమ్మెల్యే మందుల సామేలు ఏకపక్షంగా చేపట్టారని ఎంపీ చామల వర్గానికి చెందిన నాయకులు ఆరోపి స్తున్నారు. ఈ క్రమంలో ఆ ఎన్నికలను రద్దు చేయా లని కోరుతూ గాంధీ భవన్‌కు బయల్దేరారు. ఈ క్రమంలో అర్వపల్లి మండల కేంద్రంలో వారిని ఎమ్మెల్యే సామేల్ అనుచరులు అడ్డుకున్నారు. దీం తో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త ముదరడంతో ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్నారు. చివరకు పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.కాగా, ఎంపీ చామల వర్గీయులు గాంధీ భవన్‌కు వెళ్తుండగా సామేల్ అనుచరులు రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. దీంతో పలువురు గాయపడ్డారు. ఈ ఘటనలో పోలీసులకు సైతం గాయాలయ్యాయి. దీంతో పోలీసులు లాఠీచార్జ్ నిర్వహించిన పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# 'చీకటి నీడల్లో బాల్యం'.. చిన్నారులపై దారుణాలపై

## మంజుల పత్తిపాటి ఆవేదన...




బలగం టీవీ, ఆలేరు: చిన్నారులపై పెరుగుతున్న లైంగిక దాడులు, బాల్య హక్కుల ఉల్లంఘనలు, సమాజంలో నైతిక విలువల క్షీణతపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి రచించిన "చీకటి నీడల్లో బాల్యం" అనే కవిత సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కవితలో బాల్యం అమాయకత్వానికి ప్రతీక అని, కానీ రాక్షస మనస్తత్వం కలిగిన వ్యక్తుల చేతుల్లో చిన్నారుల జీవితాలు ఛిద్రమవుతున్నాయని ఆమె హృదయ విదారకంగా ఆవిష్కరించారు. న్యాయం ఆలస్యమవడం, డబ్బు ప్రభావం, సమాజంలో పెరుగుతున్న మౌనం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, యువతలో బాధ్యతారాహిత్యం వంటి అంశాలను కవితలో ప్రస్తావిస్తూ సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. చిన్నారుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మానవత్వం, నైతిక విలువలు, చట్టంపై విశ్వాసాన్ని కాపాడేందుకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని ఆమె తన రచన ద్వారా పిలుపునిచ్చారు. ఈ కవితపై పలువురు సామాజిక వేత్తలు, సాహిత్యాభిమానులు స్పందిస్తూ చిన్నారుల భద్రతపై సమాజంలో మరింత చైతన్యం అవసరమని అభిప్రాయపడుతున్నారు.

# బాన్సువాడ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య



కామారెడ్డి జూలై 08 : జిల్లాలోని బాన్సువాడ ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపుతుంది. హాస్టల్ గదిలో ఇంటర్ విద్యార్థిని అమృత ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మద్నూర్ మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన అమృత హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ బైపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. జ్వరం ఉందని కాలేజీకి వెళ్లకుండా ఉదయం హాస్టల్‌లోనే ఉండిపోయింది. మధ్యాహ్నం వచ్చిన తోటి విద్యార్థినిలు అమృత ఆత్మహత్య విషయాన్ని హాస్టల్ సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో వారు పోలీసులకు, విద్యార్థిని కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబ సభ్యులు హాస్టల్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏసీబీకు చిక్కిన సూపరింటెండెంట్



కామారెడ్డి జూలై 08 : జిల్లా కేంద్రంలో సర్వే , భూ రికార్డుల కార్యా లయ సూపరింటెండెంట్ వేంకటేశ్వర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. భూత్పూర్ మండలంలో గ్రామ పటాన్ని సరిచేయ దానికి సంబంధించి ఫిర్యాదుదారుడు నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మాటువేసి పట్టుకున్నారు. ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన ఘటన వివరాలను ఏసీబీ అధికారులు వివరించారు. సూపరింటెండెంట్‌పై కేసు నమోదు చేసి రూ. 15 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# కొల్లాపూర్ పీజీ కాలేజీ విద్యార్థిపై ప్రిన్సిపాల్ లైంగిక దాడి..



## ప్రైవేట్ పార్ట్ కొరకడంతో నగ్నంగానే పరార్!

హైదరాబాద్, జూలై 08 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ప్రభుత్వ పీజీ కాలేజీలో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. టీసీ కోసం వచ్చిన ఓ విద్యార్థితో ప్రిన్సిపాల్ అనుచితంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి తన రూమ్‌కు పిలిపించుకుని లైంగిక దాడికి యత్నించడంతో ప్రైవేట్ పార్ట్ కొరికేశాడు. దీంతో ప్రిన్సిపాల్ నగ్నంగానే పారిపోవడంతో, సదరు విద్యార్థి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశాడు. బాధిత విద్యార్థి ఫిర్యాదు ప్రకారం.. పాలమూరు వర్సిటీ పరిధిలోని కొల్లాపూర్ పీజీ కాలేజీలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్నాడు. టీసీ కోసం వచ్చిన అతనిపై ప్రిన్సిపాల్ కొంతకాలంగా అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో విద్యార్థిని కాలేజీ ప్రిన్సిపాల్‌తన గదిలోకి పిలిపించుకున్నాడు. అనంతరం విద్యార్థిపై లైంగిక దాడికి యత్నించాడు. ప్రిన్సిపాల్ తనపై చేస్తున్న చిత్రహింసలను భరించలేని విద్యార్థి కోపంతో ప్రిన్సిపాల్ ప్రైవేట్ పార్ట్స్‌ను కొరికేసి, అక్కడి నుంచి తప్పించుకున్నాడు. అనంతరం సదరు విద్యార్థి ఇతర విద్యార్థులకు జరిగిన విషయం చెప్పాడు. విషయం తెలియగానే ఇతర విద్యార్థులు ప్రిన్సిపాల్ నివాసానికి చేరుకున్నారు. ఒక్కసారిగా పెద్ద ఎత్తున విద్యార్థులు రావడంతో భయపడిపోయిన ప్రిన్సిపాల్ నగ్నంగానే అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో ఇతర విద్యార్థుల సాయంతో బాధిత విద్యార్థి పోలీసులను ఆశ్రయించాడు. తనపై ప్రిన్సిపాల్ కొద్దిరోజులుగా చేస్తున్న శారీరక, మానసిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక ప్రిన్సిపాల్ రాక కోసం పీజీ విద్యార్థులు రాత్రంతా పడిగాపులు కాశారు. ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# (మొదటిపేజీ తరువాయి)

## కాళేశ్వరం అంశంపై బీఆర్ఎస్‌పై సీఎం విమర్శలు

సమయంలో నీటిని ఎత్తిపోసే విధంగా రూపొందించిన వ్యవస్థ కరవు పరిస్థితుల్లో ఎలా ఉపయోగపడుతుందో చెప్పాలని ప్రశ్నించారు.ఎల్‌నినో ప్రభావంతో కరవు పరిస్థితులు నెలకొన్న సమయంలో వరదల ఆధారంగా రూపొందించిన ప్రాజెక్టు పనితీరుపై సందేహాలు వ్యక్తం చేసిన సీఎం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేయకుండా వాస్తవాలను అంగీకరించాలని ప్రతిపక్షాన్ని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ఇప్పటికే నిపుణుల నివేదికల ఆధారంగా చర్యలు చేపడుతోందని, ప్రాజెక్టు భవిష్యత్తుపై ప్రజల ప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదు..

నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టు అని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన జుచీజని వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకు..? అని హరీశ్ రావు ప్రశ్నించారు.

## ప్రపంచ బ్యాంక్ గుర్తింపు కేసీఆర్ పరిపాలనా దక్షతకు నిదర్శనం

దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ, కేవలం పదేళ్ల వ్యవధిలోనే తన ఆర్థిక తలరాతను తిరగరాసుకుని భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందని కేటీఆర్ గుర్తు చేశారు. పారిశ్రామికంగా, ఆర్థికంగా సుదీర్ఘకాలంపాటు అనుకూలతలు ఉన్న ఇతర రాష్ట్రాల మాదిరి కాకుండా, దార్శనిక నాయకత్వం, సాహసోపేతమైన సంస్కరణలు, వినూత్న పాలన ద్వారానే తెలంగాణ ఈ మైలురాయిని చేరుకుందని కేటీఆర్ పేర్కొన్నారు. పారిశ్రామిక అనుమతుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి అపూర్వమైన పెట్టుబడులను ఆకర్షించిన టీఎస్-ఐపాస్ తో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, రైతుబంధు వంటి ప్రతిష్టాత్మక పథకాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మిళిత వృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి, పారిశ్రామిక విస్తరణకు, మెరుగైన ఉపాధికి బలమైన పునాది వేశాయని వివరించారు.

## మళ్లీ తారాస్థాయికి అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు..

క్రూడ్ ఆయిల్ ధర 6.52 శాతం (4.69 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు దాదాపు 80 డాలర్ల వద్దకు చేరింది. అదేవిధంగా అమెరికా బెంచ్‌మార్క్ వెస్ట్ టెక్సాస్ ఇంట ర్మీడియట్ (WTI) ధర కూడా 6 శాతం (4.85 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్ల సమీపంలో ట్రేడయ్యింది. ఓ అంత ర్జాతీయ మీడియా సంస్థ తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది. టర్కీలోని అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతిగా తమ సైన్యం రాత్రికిరాత్రి ఇరాన్‌పై కొత్త దాడులు చేసిందని ఆయన తెలిపారు. "నా వరకు ఇరాన్‌తో ఒప్పందం ముగిసిపోయింది. వాళ్లతో ఇకపై చర్చలు జరపను. వాళ్లు రోగగ్రస్తులు, హింసావాదులు. అణుబాంబు దొరికితే దాన్ని వాడటానికి కూడా వెనుకాడరు. వాళ్లతో చర్చలు జరపడం అంటే సమయం వృథా చేసుకోవడమే. వాళ్లు అబద్ధాల కోరులు" అంటూ ఇరాన్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ పరిణామం భారత మార్కెట్లపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ముడి చమురు ధరల పెరుగుదలతో మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ 1,900 పాయింట్లు (2 శాతానికి పైగా) నష్టపోయి 76,259 వద్ద ట్రేడ్ అయింది. నిఫ్టీ కూడా దాదాపు 600 పాయింట్లు పతనమై 23,805 వద్ద నిలిచింది.

## ఆసక్తికరంగా తెలంగాణ రాజకీయాలు




మూడేళ్లలోనే ఆ ప్రాజెక్టు కూలేశ్వరంగా మారిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంపై చర్చ పెట్టాలని కోరుతూ కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. తనకు ఎందుకు బ్యారేజీలు అప్పగించాలో కేసీఆర్ సభకు చెప్పి మెప్పించగలిగితే 3 బ్యారేజీలను ఆయనకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వారం రోజులు కాదు, మూడేళ్లు అప్పగిస్తామని, ఎల్ అండ్ టీతో పాటు ఇతర కాంట్రాక్టర్లను తొలగించి, మేజర్ కాంట్రాక్టర్ కింద కేసీఆర్‌కు బ్యారేజీలు అప్పగిస్తామని ప్రకటించారు. కాళేశ్వరంపై చర్చ పెట్టాలని కోరుతూ కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. తనకు ఎందుకు బ్యారేజీలు అప్పగించాలో కేసీఆర్ సభకు చెప్పి మెప్పించగలిగితే 3 బ్యారేజీలను ఆయనకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వారం రోజులు కాదు, మూడేళ్లు అప్పగిస్తామని, ఎల్ అండ్ టీతో పాటు ఇతర కాంట్రాక్టర్లను తొలగించి, మేజర్ కాంట్రాక్టర్ కింద కేసీఆర్‌కు బ్యారేజీలు అప్పగిస్తామని ప్రకటించారు. కాంట్రాక్టర్లను 60సీ కింద టర్మినేట్ చేసి బ్యారేజీలు అప్పగిస్తామని, కేసీఆర్ తనకు కావాల్సిన వాళ్లందర్నీ పెట్టుకొని పని చేయాలని సవాల్ విసిరారు. కేసీఆర్ వాదనలో బలం ఉంటే, ఏ తప్పుకు పాల్పడకపోతే సభకు రావాలన్నారు. ఉభయ సభల సంయుక్త సమావేశం పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి ప్రకటించారు. సాగునీటి నిపుణులను, అడ్వకేట్ జనరల్‌ను సభలోకి పిలిచి మరీ చర్చ పెడదామన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులు వినియోగిస్తున్నామని. సచివాలయాన్ని కూడా వాడుకుంటున్నామని, ఆయన పథకాలన్నీ కొనసాగిస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ వెన్నుపూసలాంటిదని ముఖ్యమంత్రి చెప్పారు. అందులో నాలుగు పూసలు ఊడితే చేయడానికి ఏమీ ఉండదని అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలో నీళ్లు నింపే అవకాశాల్లేవని చెప్పారు. కేసీఆర్ కాళేశ్వరం కోసం రూ.97 వేల కోట్ల రుణం తెస్తే రూ.33 వేల కోట్లను ఏడాది వాయిదాల కింద చెల్లించామని సీఎం రేవంత్ చెప్పారు. కాగా.. రాష్ట్రంలో ఇప్పుడు కాళేశ్వరం పైన చర్చ జరుగుతున్న రేవంత్ చేసిన తాజా ఆఫర్ కు కేసీఆర్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## రాజీనామాకు సిద్ధం



కాళేశ్వరం పైన చేసిన ప్రసంగంలో నిజం లేదని చెప్పారు. తుమ్మిడి హెట్టికి అనుమతులున్నాయని అబద్ధాలు చెప్పారని.. అనుమతులుంటే తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. పనులు చేయకుండా తుమ్మిడిహెట్టి పేరిట రూ.2,328కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, సీఎంగా రేవంత్ విఫలం అంటూ వ్యాఖ్యానించారు. 'తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర అనుమతి ఇచ్చి ఉంటే అగ్రిమెంట్ బయటపెట్టాలి. ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. లేకపోతే సీఎం రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని సీఎం రేవంత్ కు హరీశ్ సవాల్ విసిరారు.

# ఆ మంత్రుల పై రేవంత్ ఆగ్రహం



హైదరాబాద్, జూలై 08 : తెలంగాణలో కొందరు మంత్రుల తీరు పార్టీకి సమస్యగా మారుతోంది. తమ శాఖల నిర్వహణ కంటే వివాదాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది. వారిలో ఇద్దరి విషయంలో ఇప్పటి కే పార్టీ అధినాయకత్వం ఆగ్రహంగా ఉంది. మరి కొంత సమయం ఇచ్చి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన చేసింది. అయినా, వారిలో మార్పు కనిపించటం లేదనే అభిప్రాయం పార్టీ లో వినిపిస్తోంది. దీంతో.. వారిని ఇక ఉపేక్షించకుండా చర్యలకు సీఎం రేవంత్ సమాయత్తం అవుతున్నట్లు పార్టీలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. రేవంత్ కేబినెట్ లో కొందరి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. కేబినెట్‌లో సీనియర్లుగా చెప్పుకొనే వారు తోచింది తాము చేసుకుంటూ పోతుండటంతో అనేక సమస్యలు వస్తున్నాయి. కేబినెట్ లోని మంత్రుల తీరు కారణంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో పడుతోందనే వాదన బలంగా వినిపిస్తోంది. పలు కేబినెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ క్లాస్ తీసుకున్నా వారిలో మార్పు రావటం లేదు. అంతర్గతంగా చర్చించాల్సిన అంశాల పైన ఓపెన్ గా ఆగ్రహం వ్యక్తం చేయటం.. కేబినెట్ సమావేశాలకు దూరంగా ఉండటం.. సీఎం నిర్ణయాలను తప్పుబట్టే విధంగా వ్యాఖ్యలు చేయటం వంటివి సమస్యగా మారుతున్నాయి. తాను ఎంత కష్టపడినా కొందరి తీరు కారణంగా ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తున్నారనే అభిప్రాయం పార్టీ ముఖ్యుల్లో వినిపిస్తోంది. వీరిని కట్టడి చేసేందుకు త్వరలోనే నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. కేబినెట్ మంత్రుల మధ్య సమన్వయం లేకపోవటం స్పష్టంగా కనిపిస్తోందనే విశ్లేషణలు ఉన్నాయి. సీనియర్ నేతలు - మంత్రుల మధ్య వివాదాలు బయటకు వస్తున్నాయి. ఈ సమస్య ల పైన హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లటం కూడా పార్టీ ముఖ్య నేతలకు నచ్చటం లేదు. వరంగల్ లాంటి ప్రాంతాల్లో నేతల మధ్య కోల్డ్ వార్ అనేక సందర్భాల్లో బయట పడింది. ప్రత్యక్షంగా ఆధిపత్య పోరుగా మారుతోంది. ఒకరి పైన మరొకరు ఫిర్యాదు చేసుకోవటం పార్టీకి సమస్యలను తెచ్చి పెడుతోంది. దీంతో పాటుగా ప్రతిపక్షాల ట్రాప్ లో కొందరు మంత్రులు పడుతున్నారని.. దీని కారణంగా రాజకీయంగా నష్టం జరుగుతోందనే వాదన ఉంది. దీంతో.. ఈ మొత్తం వ్యవహారాల పైన పార్టీ అధినాయకత్వానికి వివరించి అవసరమైన మార్పులు - చేర్పుల దిశగా సీఎం రేవంత్ సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ ఎన్నికలు... ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పని చేయాల్సిన పరిస్థితుల్లో ఇలా సమస్యలు తీసుకొస్తున్న వారి విషయంలో కఠినంగా ఉండాలని భావిస్తున్నారు. దీంతో.. ఈ నెలాఖరులో మంత్రివర్గంలో మార్పులకు అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రక్షాళన తప్పదని చెబుతున్నారు.

## ఉద్యోగం, ఆస్తి కోసం తల్లిని చంపించిన కుమార్తె..

- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నం



జైపూర్ : తల్లి ఉద్యోగం, ఆస్తి కోసం కుమార్తె తన బంధువులతో కలిసి కుట్ర పన్నింది. వాహనంతో ఢీకొట్టించి హత్య చేయించింది. తన తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు నమ్మించేందుకు ప్రయత్నించింది. మృతురాలి సోదరుడి ఫిర్యాదుతో ఈ కుట్రను పోలీసులు రట్టు చేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రతాప్ నగర్‌లో నివసించే 45 ఏళ్ల నీరజా శర్మను జూలై 3న వేగంగా వచ్చిన స్కార్పియో వాహనం ఢీకొట్టడంతో ఆమె మరణించింది. తన తల్లి రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు నమ్మించేందుకు 23 ఏళ్ల కుమార్తె ఆయుషి తన బంధువులతో కలసి ప్రయత్నించింది.కాగా, నీరజ సోదరుడు రాకేష్ ఆమె మరణంపై అనుమానం వ్యక్తం చేశాడు. రోడ్డు ప్రమాదంలో సోదరి చనిపోవడం వెనుక ఏదో కుట్ర ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మేన కోడలు ఆయుషి, ఇతర బంధువులపై అతడు అను మానం వ్యక్తం చేశాడు. దీంతో పోలీసులు దర్యాప్తు చేశారు. నీరజ మరణం ప్రమాదవశాత్తు సంభవిం చింది కాదని, ముందస్తు ప్రణాళికతో చేసిన హత్య అని తేలింది. మరోవైపు నీరజను చంపడానికి నిం దితులు రూ.7 లక్షలకు కాంట్రాక్ట్ కిల్లర్స్‌ను నియ మించుకున్నారని, రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిం చడానికి ప్రయత్నించారని పోలీసులు దర్య ప్తులో బయటపడింది. దీంతో మృతురాలి కుమార్తె ఆయు షిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అసలు విషయం ఆమె చెప్పిం ది.ఏడాది కిందట ఆయుషి తండ్రి విజయ్ కుమార్ శర్మ మరణించగా కారుణ్య ప్రాతిపదికన న్యాయస్థానంలో క్లరికల్ ఉద్యోగాన్ని ఆయన కుటుంబానికి ఆఫర్ చేశారు. అయితే ఆ ఉద్యోగంతనకు ఇవ్వాలని ఆయుషిడిమాండ్ చేసిం ది. అయినప్పటికీ తల్లి నీరజ ఆ పోస్ట్ తీసుకున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యో గంతో పాటు ఆస్తి కోసం తల్లిని హత్య చేసేందుకు బంధువులతో కలిసి కుమార్తె కుట్ర పన్నిపట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆయుషి, ఆమె బంధు వు, కాంట్రాక్ట్ కిల్లర్స్‌తో సహా ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి..

- గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్.



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల: స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీ, మన స్త్రీనిధి యాప్ వినియోగం రుణాల దుర్వినియోగం, మోసాలపై కఠిన చర్యలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. స్త్రీనిధి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న రుణాల పంపిణీ, రికవరీ, రుణాల దుర్వినియోగంపై తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ఏపీఎంలతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు స్త్రీనిధి తోడ్పడుతుందని, సంఘాలకు అవసరమైన రుణాలు సకాలంలో అందేలా చూడడంతో పాటు, మండలాల వారీగా పనితీరు నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.113 కోట్ల వార్షిక రుణ లక్ష్యం కేటాయించబడిందని, లక్ష్య సాధనలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలను గుర్తించి వేగంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో రికవరీ శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జీరో రికవరీ ఉన్న స్వయం సహాయక సంఘాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంబంధిత మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సంఘాలతో సమావేశాలు నిర్వహించి, బకాయిల వసూళ్లపై అవగాహన కల్పించాలని సూచించారు.రుణాల దుర్వినియోగం, మోసాలకు సంబంధించిన కేసులపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుని, వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాల ఉత్పత్తి, గొర్రెల పెంపకం, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ, మదర్ యూనిట్లు, క్యాంటీన్లు, పీఎంఎఫ్‌ఎంఈ, గృహ మరమ్మతులు, రూఫ్‌టాప్ సోలార్, ఈ-బైక్‌లు, ఈ-ఆటోలు వంటి జీవనోపాధి కార్యక్రమాలకు అర్హులైన సంఘాలను ప్రోత్సహించి మరింత మందికి రుణాలు అందేలా చూడాలని సూచించారు.మన స్త్రీనిధి మొబైల్ యాప్ వినియోగాన్ని విస్తృతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు యాప్‌ను వినియోగించేలా అవగాహన కల్పించాలని, యాప్ ద్వారా రుణ వివరాలు, ఈఎంఐలు, చెల్లింపులు, పొదుపు వివరాలు, బీమా సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పశు సంవర్ధక శాఖ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మత్స్య శాఖ అధికారి సౌజన్య, పంచాయితీ అధికారి జయశీల, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, డీపీఎంలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు..



బలగం టీవీ, మంచిర్యాల: కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విమర్శల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్‌లో ప్రస్తుతం ఉన్న నీటి మట్టంపై వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ ఆయన మాట్లాడిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.కన్నెపల్లి పంప్ హౌస్‌లో 92 మీటర్ల వద్ద నీటి మట్టం ఉంటే పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉంటుందని, ప్రస్తుతం అక్కడ 102 మీటర్ల వద్ద నీరు అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉన్న సందర్భాల్లో కూడా ప్రాణహిత నది సంగమం వద్ద వరద ప్రవాహం కొనసాగుతుందని తెలిపారు.ఏ కాలంలోనైనా ప్రాణహిత నది నుంచి నీటిని వినియోగించుకునే వీలుండేలా దూరదృష్టితోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ప్రశాంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ పార్టీపై రాజకీయ కోపంతో అసలు నీళ్లే లేవని ప్రచారం చేయడం రైతులను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలను పక్కనపెట్టి వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్‌లో మోటార్లు ప్రారంభించి నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు కార్మికులకు అండగా ఉంటాం

### మాజీమంత్రి తలసాని



హైదరాబాద్, జూలై 08 : ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు ముగిశాకే ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం కార్మికులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డ్రైవర్ శంకర్ గౌడ్సం స్మరణ సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. మాజీ మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసమే శంకర్ బలిదానం జరిగిందని పేర్కొన్నారు. వేలాదిమంది ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరుగుతుందని ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికులలో ఐక్యత లేని కారణంగా ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిం చారు. శంకర్ గౌడ్ కుమారునికి ఉద్యోగం కల్పించడంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ కేసీఆర్ ప్రభుత్వంలోనే పూర్తయిందని, అపాయింటెడ్ డేను ప్రభుత్వం ప్రకటించడమే మిగిలి ఉండగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు.

## అధికారిక లాంఛనాలతో మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి అంత్యక్రియలు



హైదరాబాద్, జూలై 08 : మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి అంత్యక్రియను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆదేశాలు జారీ చేసింది. కుటుంబసభ్యులతో సంప్రదించి, అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని సూచించింది. అంత్యక్రియల తేదీ, సమయం, వేదిక ఖరారు చేసుకుని, అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపింది.భువనగిరి మాజీ ఎమ్మె ల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, నిరాడంబర నేత కొమ్మిడి నరసింహారెడ్డి మంగళవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలం గా ఆయన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ప్రజా సమస్యల పరిషారమే జీవిత లక్ష్యంగా భావించి, పదవులను ప్రజాసేవకు వేదికగా మలిచిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి నరసింహారెడ్డి రామచంద్రరెడ్డి, లక్ష్మమ్మ దంపతులకు నాలుగో సంతానంగా ఆయన జన్మించారు. భార్య సుకన్య. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఆస్తులు కూడబెట్టకుండా, ఒక పాత సూటర్ మినహా సొంత ఇల్లు కూడా నిర్మించుకోకుండా ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం : సీఎం రేవంత్

బలగం టీవీ, హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజలనే తన కుటుంబంగా భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడిగా ఆయనను కొనియాడారు.ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, మానవతా దృక్పథం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

## సంపాదకీయం

# ఇరాన్‌పై భీకర దాడులు.. విరుచుకుపడ్డ అమెరికా..!



**హైదరాబాద్, జూలై 08 :**
పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా మరోసారి ఉద్రిక్తంగా మారింది. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ జరిపిన దాడులకు ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు జరిపింది. ఇందుకు ప్రతిగా బహ్రెయిన్, కువైట్‌పై ఇరాన్ దాడులు నిర్వహించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన జలసంధిలో ఇంధన రవాణాను పునరుద్ధరించే ప్రయత్నాలను నౌకలపై జరిగిన దాడులు భగ్నం చేశాయి. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైన తొలి రోజే అమెరికా జరిపిన దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభమైన తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖమేనీ అంత్యక్రియలు గురువారం ముగియనున్నాయి. ఖమేనీ అంత్యక్రియల తర్వాత జలసంధిని పూర్తిగా తెరువడం, తన అణు కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవడం వంటి అత్యంత క్లిష్టమైన అంశాలపై ఇరాన్ దృష్టి సారించి తుది ఒప్పందం చేసుకోవలసి ఉంది. చర్చల నుంచి వైదొలుగుతున్నట్లు ఏ ఒక్క దేశమూ ప్రకటించనప్పటికీ ఈ పరస్పర దాడులతో చర్చల కొనసాగింపు ప్రశ్నార్థకంగా మారింది. బెదిరింపులు, బలవంతపు వసూళ్ల శకం ముగిసింది. దీని వల్ల ఎలాంటి ఫలితం ఉండదు. మేము తలొగ్గం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ ఖలీబాఫ్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడి చేసినందుకు భారీ మూల్యం చెల్లించేలా చేయడానికి అమెరికా దళాలు దాడులు చేశాయి అని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ తెలిపింది. గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్లు, ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డు ఉపయోగించే 60కిపైగా చిన్న పడవలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు కమాండ్ పేర్కొంది. జలసంధిలో వాణిజ్య నౌకలకు ఈ చిన్న పడవలు ముప్పుగా పరిణమించాయి. తాత్కాలిక శాంతి ఒప్పందాన్ని పాటించని పక్షంలో ఇరాన్‌ను జవాబుదారీని చేయడానికి అమెరికా సైన్యం సన్నద్ధంగా ఉందని కమాండ్ తెలిపింది. ఒక విడత దాడులు ముగిశాయని కమాండ్ ప్రకటించింది.బందర్ మహషహర్‌సహా అనేక ప్రదేశాలలో పేలుళ్లు జరిగినట్లు వార్తలు వచ్చాయని ఇరాన్ ప్రభుత్వ మీడియా బుధవారం తెలిపింది. ఒక గార్డ్ సభ్యుడు మరణించినట్లు కూడా పేర్కొంది. అణు విద్యుత్ కర్మాగార సముదాయం ఉన్న బుషెహర్‌పై కూడా దాడులు జరిగినట్లు మీడియా పేర్కొంది. అమెరికా నౌకాదళానికి చెందిన 5వ ఫ్లీట్‌కు నిలయమైన బహ్రెయిన్, అమెరికా సైనిక దళాలకు స్థావరమైన కువైట్ రెండూ బుధవారం ఉదయం క్షిపణి హెచ్చరికలను జారీచేశాయి. ఈ రెండు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు గార్డ్ ఒక ప్రకటన జారీచేసింది.దాడులకు ముందు తాత్కాలిక ఒప్పందంలో భాగంగా ఇరాన్ చమురు అమ్మకానికి అధికారం ఇచ్చిన లైసెన్సును అమెరికా రద్దు చేసింది. చైనాకు మార్కెట్ ధర కన్నా తక్కువకే ఇరాన్ అక్రమంగా చమురు అమ్ముతున్నట్లు అమెరికా అనుమానిస్తున్నది. ఒమన్ తీరానికి దూరంగా ఉన్న ఒక ట్యాంకర్‌పై దాడి జరిగి అది మంటల్లో చిక్కుకుందని బ్రిటన్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. హెచ్చరికలను విస్మరించినందుకే ఆ ట్యాంకర్‌పై దాడి జరిగిందని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాని, ఆ దాడికి తామే బాధ్యులమని ఇరాన్ నేరుగా ప్రకటించలేదు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలలో పాకిస్థాన్‌తోపాటు కీలక మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఖతార్ ఇరాన్‌ను పూర్తిగా చట్టపరంగా బాధ్యురాలిగా పరిగణిస్తున్నది.యుద్ధాన్ని నిలిపివేయడానికి ఇరాన్‌తో కుదుర్చుకున్న తాత్కాలిక శాంతి ఒప్పందం ముగిసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. హోర్ముజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు ప్రతీకారంగా అమెరికా తాజాగా దాడులు ప్రారంభించిన కొన్ని గంటలకే ఈ పరిణామం చోటుచేసుకుంది. తుర్కియేలో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశంలో తీవ్ర ఆగ్రహంతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్ నాయకులను నీచులు, రోగులుగా నిందించారు. ఇరాన్‌తో సంబంధాలు ఏర్పర్చుకోవడానికి తాను ఇష్టపడటం లేదని ఆయన స్పష్టం చేశారు.కేవలం మూడు వారాల క్రితమే ఇరాన్‌తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పం దం(ఎంవోయూ) గురించి విలేకరులు ప్రశ్నించగా నా వరకు ఆ ఎంవోయూ ముగిసిపోయింది. ఇకపై వారితో వ్యవహరించడం నాకు ఇష్టం లేదు అని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యల తర్వాత అంతర్జాతీయ ముడి చమురు ధరలు 3 శాతం పెరిగినప్పటికీ క్షేత్రస్థాయిలో దీని ప్రభావం ఏమిటన్నది తెలియరాలేదు. యుద్ధాన్ని అంతం చేసేందుకు తాత్కాలిక ఒప్పందంపై సంతకాలు చేసిన తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య సంబంధాలు మాత్రం మెరుగుపడలేదు. అమెరికా అధ్యక్షుడు బుధవారం ఇరాన్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వారు నీచులు, రోగులు, దుర్మార్గులు, హింసాత్మక వ్యక్తులు. వారి వద్ద అణ్వాయుధం ఉంటే దాన్ని కూడా ప్రయోగిస్తారు అంటూ ఇరాన్‌పై ట్రంప్ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.
ఇరాన్‌కు తాను ప్రధాన లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్‌పై తన ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను సమర్థించుకుంటూనే ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకునేలా అనుమతించకూడదని ఆయన హెచ్చరించారు. అంకారాలో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ తనను హత్య చేయడానికి ఇరాన్ కుట్ర పన్నుతున్నదని తాను నమ్ముతున్నానని, అయినప్పటికీ తాను వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు.

# రైతన్నలకు అలర్ట్..కేంద్రం తెచ్చిన కొత్త ప్లాన్




**న్యూఢిల్లీ, జూలై 08 :**
దేశాన్ని పీడించడానికి సిద్ధమైన ఎల్ నినో ముప్పు, రుతుపవనాల అనిశ్చితిపై కేంద్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన అప్రమత్తమైంది. అన్నదాతను ఆదుకునేందుకు, ఖరీఫ్ సాగును కాపాడేందుకు స్పష్టమైన, పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అత్యంత భరోసానిచ్చారు. దేశంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, వర్షపాతాన్ని ప్రభుత్వం నిరంతరం డేగకన్నుతో పర్యవేక్షిస్తోందని, రైతాంగం ఎట్టిపరిస్థితుల్లోనూ అధైర్యపడొద్దని ఆయన స్పష్టం చేశారు.ప్రకృతి సవాలు విసిరినా.. జూలై మేఘాలు రైతుకు కాస్త ఊరటనిచ్చాయి. జూన్ నెలలో దేశవ్యాప్తంగా ఏకంగా 33 శాతం వర్షపాత లోటు నమోదు కాగా, జూలైలో కురుస్తున్న విస్తారమైన వర్షాల వల్ల ఆ లోటు కాస్తా 24 శాతానికి తగ్గిందని మంత్రి చౌహాన్ వెల్లడించారు. దీనివల్ల వర్షపాత లోటుతో అల్లాడుతున్న జిల్లాల సంఖ్య 262 నుంచి 178కి పడిపోవడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి వ్యవసాయాధారిత రాష్ట్రాల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులను కేంద్రం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోందని వివరించారు. రుతుపవనాల ఆలస్యం కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ సాగుపై కొంత ప్రభావం పడింది. ప్రస్తుతం దేశంలో 350.85 లక్షల హెక్టార్లలో మాత్రమే ఖరీఫ్ సాగు పూర్తయింది. ఇది గత ఏడాదితో పోలిస్తే దాదాపు 91.95 లక్షల హెక్టార్లు తక్కువ. ముఖ్యంగా సోయాబీన్, పత్తి పంటల సాగు వెనుకబడటంతో, కేంద్రం వెంటనే ప్రత్యామ్నాయ ప్రణాళికలను తెరపైకి తెచ్చింది. తక్కువ నీటితో, స్వల్ప వ్యవధిలోనే చేతికొచ్చే మొక్కజొన్న, సజ్జలు, పెసర్లు వంటి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు మంత్రి సూచించారు. ఈ విపత్కర పరిస్థితులను ముందే ఊహించిన కేంద్ర ప్రభుత్వం.. ఏప్రిల్ నెల నుంచే ముందస్తు సన్నాహాలు ప్రారంభించింది. ఐసీఏఆర్ (×జూా=) భాగస్వామ్యంతో ప్రతి జిల్లాకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి రాష్ట్రాలకు అందించింది. జూన్ నెలలో దేశవ్యాప్తంగా చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' (పొలాన్ని రక్షించుకుందాం) కార్యక్రమంలో భాగంగా రికార్డు స్థాయిలో 1.24 లక్షల ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అవగాహన సదస్సులు నిర్వహించారు. దీనిద్వారా దాదాపు 80 లక్షల మంది రైతులకు నిపుణులతో నేరుగా సలహాలు, సూచనలు అందించడం విశేషం. రైతాంగానికి ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా తట్టుకునేలా కేంద్రం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇందుకోసం 1.75 లక్షల క్వింటాళ్ల జాతీయ విత్తన నిల్వలను సిద్ధంగా ఉంచింది. ఎక్కడైనా విత్తనాల కొరత తలెత్తితే క్షణాల్లో సరఫరా చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది. దీనికితోడు, రైతులకు పెట్టుబడి కష్టాలు రాకుండా కిసాన్ క్రెడిట్ కార్డ రుణాస్తులను వేగంగా ఆమోదిస్తున్నామని, ఇప్పటివరకు 94 వేలకు పైగా అప్లికేషన్లను క్లియర్ చేశామని మంత్రి తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల పంట నష్టపోతే ఆర్థిక అండగా నిలిచేందుకు 'ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన' కింద రిజిస్ట్రేషన్లను మరింత వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎల్ నినో ముప్పును తిప్పికొట్టేందుకు కేంద్రం ప్రత్యేకంగా 'ఎల్ నినో మానిటరింగ్ సెల్'ను రంగంలోకి దించింది. పంటల వాతావరణ నిఘా విభాగం, రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌లు నిరంతరం 24/7 సమన్వయం చేసుకుంటూ సాగు ప్రగతిని అంచనా వేస్తున్నాయి. "మేం కేవలం నివేదికలను గమనించడం లేదు.. క్షేత్రస్థాయిలో తగిన వనరులతో ఏ సవాలునైనా ఎదుర్కొనేందుకు, రైతన్నను గుండెల్లో పెట్టుకుని కాపాడుకునేందుకు సిద్ధంగా ఉన్నాం" అంటూ శివరాజ్ సింగ్ చౌహాన్ దేశ రైతాంగానికి నమ్మకమైన భరోసానిచ్చారు.

## వర్షాలతో కుప్పకూలిన భారీ భవనం..

### శిథిలాల కిందే 16 మంది

**న్యూఢిల్లీ, జూలై 08 :** భారీ వర్షాల కారణంగా మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలు జల దిగ్బంధంలో ఉన్నాయి. రహదారులు, కాలనీలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. పురాతన భవనాల్లో నివసిస్తున్న వారిని ఖాళీ చేయిస్తున్నారు. ఈ క్రమంలో పుణెలోని పింప్రీ చించ్వాడా అనే ప్రాంతంలో ఓ భారీ బిల్డింగ్ కుప్పకూలింది. వర్షాల ధాటికి ఆ భవనం కుప్పకూలగా అందులో దాదాపు 16 మంది కార్మికులు చిక్కుకున్నారు. అది ఓ ప్రైవేట్ వేస్ట్ ప్రాసెసింగ్ కంపెనీకు చెందిన పరిపాలన భవనం అని తెలుస్తోంది. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను ప్రస్తుతం బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు అధికారులు. భారీ వర్షాల కారణంగానే భవనం కుప్పకూలినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్నవారంతా ఆ సంస్థలే పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది అని తెలుస్తోంది. ఇక ఇప్పటికే అక్కడకు చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఫైర్ బ్రిగేడ్ సిబ్బంది క్షతగాత్రులను బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదే ఘటనపై పింప్రీ చించ్వాడా మేయర్ రవి లాండ్గే మాట్లాడుతూ.. బిల్డింగ్ కుప్పకూలిన సమయంలో ఆఫీస్ లోని ఉద్యోగులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారని దాంతో ఒక్కసారిగా వారిపై స్లాబ్ పడిపోయిందని పేర్కొన్నారు. వారిలో ఇద్దరు ఎలాగోలా తప్పించుకున్నారని మిగతా వాళ్లు శిథిలాల కిందే చిక్కుకుపోయారని తెలిపారు. ఇక బిల్డింగ్ కుప్పకూలిన ప్రదేశం వద్ద స్థానికులు, సిబ్బంది బంధువులు, కుటుంబసభ్యులు భారీగా చేరుకుంటున్నారు. మరోవైపు మహారాష్ట్రలోని పుణె, పింప్రి చించ్వాడా ప్రాంతాల్లో భారీగా వర్షాలు నమోదవుతున్నాయి. వరదలు సంభవిస్తున్నాయి. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇప్పటివరకు 6 వేల మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు అధికారులు. అలాగే పుణెలో ఇప్పటికే పాఠశాలలు, కాలేజీలు మూసివేశారు. అటు భారత వాతావరణ శాఖ ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# మళ్లీ ఆకాశానికి క్రూడాయిల్ ధరలు..!



### ట్రంప్ చెప్పిన ఒక్క మాటతో..!

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ముగిసిపోయి కాల్పుల విరమణ కొనసాగుతూ, త్వరలో తుది శాంతి ఒప్పందం కూడా కుదురుతుందని భావిస్తున్న తరుణంలో 24 గంటల్లో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ముఖ్యంగా దివంగత సుప్రీం లీడర్ అంత్యక్రియలతో భావోద్వేగంలో ఉన్న ఇరాన్ హోర్ముజ్ లో నౌకలపై దాడులకు దిగడంతో, అమెరికా ప్రతిదాడులు చేపట్టింది. వీటికి ప్రతిగా మళ్లీ ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్ లను టార్గెట్ చేసుకుంది. ఈ నేపథ్యంలో ఇరాన్ లో సీజ్ ఫైర్ ముగిసిందంటూ ట్రంప్ చేసిన ప్రకటన మొత్తం స్టోరీని మళ్లీ మొదటికి తీసుకొచ్చేసింది. ట్రంప్ ప్రకటన నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు మళ్లీ ఎగబాకడం ప్రారంభించాయి. చమురు సరఫరాపై కొత్త ఆందోళనలు నెలకొనడంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 78 డాలర్లకు చేరువైంది. ప్రపంచ ఇంధన మార్కెట్లలో అనిశ్చితి పెరగడంతో పెట్టుబడిదారులు భారీగా కొనుగోళ్లకు మొగ్గు చూపారు.ఇవాళ ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 5 శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 77 డాలర్లకు పైగా ట్రేడైంది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ కూడా గణనీయంగా లాభపడింది. గత కొన్ని వారాల్లో నమోదైన అత్యధిక స్థాయికి చమురు ధరలు చేరాయి. టర్కీలో జరిగిన నాటో సమావేశం సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, ఇరాన్‌తో ఉన్న అవగాహన ఒప్పందం ఇక అమల్లో లేదని స్పష్టం చేశారు. అలాగే ఇరాన్‌తో కొత్త చర్చలు కొనసాగించే ఆసక్తి లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లలో చమురు సరఫరాపై భయాందోళనలను మరింత పెంచాయి. ఇప్పటికే అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండగా.. ఇరాన్‌పై అమెరికా తీసుకున్న తాజా చర్యలు, హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. 80 డాలర్లకు క్రూడాయిల్ ? చమురు సరఫరాపై ఆందోళనలు ఇలాగే కొనసాగితే బ్రెంట్ క్రూడ్ ధర త్వరలోనే బ్యారెల్‌కు 80 డాలర్ల స్థాయిని తాకే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరలపై కూడా పరోక్ష ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లు అమెరికా-ఇరాన్ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతలు మరింత పెరిగితే ముడి చమురు ధరల్లో మరోసారి భారీ హెచ్చుతగ్గులు నమోదయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## విద్యార్థులతో కలిసి ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్ వీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, జూలై 08 :**
ఫిఫా వరల్డ్ కప్--2026లో భాగంగా అర్జెంటీనా--ఈజిప్ట్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరిత ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంక్షేమ పాఠశాలల విద్యార్థులతో కలిసి వీక్షించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై మ్యాచ్‌ను తిలకించిన సీఎం, విద్యార్థులతో కలిసి ఆటను ఆస్వాదించారు.మ్యాచ్ ప్రారంభం నుంచి చివరి నిమిషం వరకు విద్యార్థుల కేరింతలు, ఉత్సాహ నినాదాలతో శిల్పకళా వేదిక సందడిగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానులను అలరించిన ఈ పోరులో అర్జెంటీనా జట్టు 3--2 గోల్స్ తేడాతో ఈజిప్ట్‌పై విజయం సాధించగా, విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఇటీవల హైదరాబాద్ పర్యటనతో రాష్ట్రంలో ఫుట్‌బాల్‌కు కొత్త ఊపు వచ్చిన నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను ప్రత్యేకంగా విద్యార్థులకు వీక్షించే అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తి పెంపొందించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి క్రీడా స్ఫూర్తిని పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గత డిసెంబర్‌లో మెస్సీ హైదరాబాద్‌లో పర్యటించి ఉప్పల్ స్టేడియంలో అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. ఆయన సందర్శన రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు, విద్యార్థులకు విశేష ప్రేరణగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో ఫిట్‌నెస్, జట్టు భావన, పోటీతత్వాన్ని పెంపొందించే కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# తృణమూల్ కు ఈడీ భారీ షాక్..!

### ఆ ఖాతాల్లో ఏకంగా రూ.440 కోట్లు ఫ్రీజ్ ..!




**న్యూఢిల్లీ, జూలై 08 :** పశ్చిమబెంగాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన తర్వాత తిరిగి కోలుకునేందుకు ప్రయత్నిస్తున్న మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (ఎతీఱఅఱఎశీశీశ్రీ జశీఅస్త్రతీవం)ని ఎట్టి పరిస్థితుల్లో లేవనీయకుండా చేసేందుకు కేంద్రం ఈడీ సాయంతో ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన రూ.440 కోట్లు ఉన్న బ్యాంక్ అకౌంట్లను ఇవాళ ఈడీ ఫ్రీజ్ చేసేసింది. దీంతో మమతా బెనర్జీ పార్టీకి ఈ నిధులు వాడుకునే అవకాశం లేకుండా పోయింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మూడు బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసి నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఓ ప్రకటనలో తెలిపింది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మూడు ఎఱఖీజ బ్యాంక్ ఖాతాల్లో మొత్తం రూ. 440.42 కోట్లు ఉన్నాయని ఈడీ పేర్కొంది. పార్టీ నిధుల ద్వారా భారీ స్థాయిలో అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగాయని, మనీ లాండరింగ్, నిధుల దుర్వినియోగానికి సంబంధించి వీటిపై దర్యాప్తు జరుగుతోందని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో భాగంగా ఢిల్లీ పరిధిలోని ఐదు ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ ప్రాంతాలన్నీ విమానయాన రంగంలో కార్యకలాపాలు సాగించే కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కు సంబంధించినవే. ఏప్రిల్ 2023, జూన్ 2026 మధ్య కాలంలో తృణమూల్ ఖాతాల నుండి కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు, దానికి అనుబంధంగా ఉన్న మరో కంపెనీకి సుమారు రూ.160 కోట్లు బదిలీ అయినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత, కేర్‌వెల్ ఏవియేషన్ సంస్థ సుమారు రూ.82.96 కోట్లను కొత్తగా ఏర్పాటైన ఒక అనుబంధ కంపెనీ ఖాతాలకు పంపిందని ఈడీ పేర్కొంది. ఈ నిధులలో అధిక భాగాన్ని ఎంబ్రాయర్ లెగసీ 600 విమానం, అగస్టా 109 స్రా హెలికాప్టర్ కొనుగోలుకు వాడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ రెండింటి కొనుగోలుకు మొత్తం రూ.112 కోట్లు ఖర్చు చేశారు. అగస్టా హెలికాప్టర్ కొనుగోలులో కొంత విదేశీ నిధులను కూడా ఉపయోగించారని, అయితే అందులో ఎక్కువ భాగం నేరుగా తృణమూల్ ఖాతాల నుండే వచ్చాయని కూడా ఈడీ చెబుతోంది. దీనిపై టీఎంసీ ఇంకా స్పందించలేదు.

# తుంగతుర్తి కాంగ్రెస్‌లో 'మండల' మంటలు..

**అర్వపల్లిలో ఇరువర్గాల రాళ్లదాడి!**

**ఎమ్మెల్యే సామేల్ అనుకూల, వ్యతిరేక వర్గాల బాహాబాహి.. అదుపు చేసేందుకు పోలీసుల లాఠీచార్జ్.. గాంధీభవన్‌కు చేరిన రగడ**



**బలగం టీవి, హైదరాబాద్**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన వర్గపోరు మరోసారి బహిర్గతమైంది. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ అనుకూల, వ్యతిరేక వర్గాలు నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో పరస్పరం దాడులకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడి చేసుకోవడంతో పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. గొడవను అదుపు చేసేందుకు పోలీసులు జరిపిన లాఠీచార్జ్‌లో కొందరు పోలీసులకు సైతం గాయాలైనట్లు సమాచారం.

**'ఛలో గాంధీభవన్' అడ్డగింతతోనే రచ్చ!**

నియోజకవర్గంలోని 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం ఈ రచ్చకు ప్రధాన కారణమైంది. ఎమ్మెల్యే సామేల్‌కు వ్యతిరేకంగా ఉన్న 'ఒరిజినల్ కాంగ్రెస్' వర్గీయులు బుధవారం 'ఛలో గాంధీభవన్' కార్యక్రమం చేపట్టారు. అయితే, గాంధీ భవన్‌కు బయలుదేరుతున్న కార్యకర్తలను అర్వపల్లి వద్ద ఎమ్మెల్యే అనుకూల వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి, అది కాస్తా హింసాత్మక ఘర్షణకు దారితీసింది. ఈ గొడవ తర్వాత కూడా వ్యతిరేక వర్గీయులు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ఆయన ఒంటెద్దు పోకడలపై పీసీసీ (్రాజజ) నేతలకు ఫిర్యాదు చేశారు.

**బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికే పదవులా?**

గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యే మందుల సామేల్.. పార్టీలో పాతవారిని తొలగించి, తన వెంట వచ్చిన వారికే మండల అధ్యక్ష పదవులను కట్టబెడుతున్నారని వ్యతిరేక వర్గం ఆరోపిస్తోంది. ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ నియామకాలను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరుపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, దివంగత మాజీ మంత్రి ఆర్.దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఎంపీ లేఖ..**

మండల అధ్యక్షుల నియామక వివాదం ఇప్పుడు అధిష్ఠానం వద్దకు చేరింది. ఈ నియామకాలపై అందరిలో ఏకాభిప్రాయం వచ్చే వరకు వీటన్నింటినీ హోల్డ్‌లో (నిలిపివేయాలని) పెట్టాలంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు అధికారికంగా లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ లేఖతో తుంగతుర్తి కాంగ్రెస్ లొల్లి మరింత రచ్చకెక్కినట్లయింది. జిల్లాలో పట్టు సాధించేందుకు ఇరువర్గాలు చూస్తుండటంతో రానున్న రోజుల్లో ఈ వివాదం ఎలాంటి మలుపు తిరుగుతుందోనని స్థానిక నేతలు ఆందోళన చెందుతున్నారు.

# జీతాల్లేవు.. బిల్లులు చెల్లించరు.. ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు?:

**హైకోర్టు సీరియస్!**

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చట్టబద్ధతపై న్యాయస్థానం సందేహాలు..**

**నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశం**



**బలగం టీవి, హైదరాబాద్**

హైదరాబాద్, జులై 9: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. ప్రజాధనాన్ని ఇలా చట్టసభల అనుమతి లేకుండా పంపిణీ చేయడంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాజ్యాంగ ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధం: పిటిషనర్ఈ పథకాల లీగల్ వాలిడిటీని సవాల్ చేస్తూ ప్రముఖ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు. చట్టసభ ఆమోదం లేకుండా వందల కోట్ల ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు పూర్తిగా విరుద్ధమని పిటిషనర్ కోర్టులో గట్టిగా వాదించారు. ఈ పథకాలకు సంబంధించి ప్రభుత్వం వివిధ కాలాల్లో జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని ఆయన న్యాయస్థానాన్ని కోరారు. ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై ఘాటు వ్యాఖ్యలు..విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ శ్రవణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, నిధుల వ్యయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆర్థిక వ్యవహారాల్లో రాష్ట్రం ఎలా వ్యవహరించాలనే దానిపై న్యాయస్థానం మార్గనిర్దేశం చేయదు. కానీ, నిధులను ఖర్చు చేయడంలో ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట ప్రాధాన్యత ఉండాలి కదా! ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి. చివరకు న్యాయవ్యవస్థలో అడ్‌హాక్‌గా పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు లేవు. కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి. డబ్బుల కోసం ప్రభుత్వ భూములను అమ్మేస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో మునిగి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఇవ్వాలని ఎవరైనా ప్రత్యేకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారా?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చని, కానీ చెల్లింపుల విషయంలో ప్రాధాన్యతలు ముఖ్యం అని హితవు పలికింది. రూ.90 కోట్లు అనర్హుల పాలు..పిటిషనర్ విజయ్ గోపాల్ తన వాదనలు కొనసాగిస్తూ.. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ.13,484 కోట్లు ఖర్చు చేశారని కోర్టు దృష్టికి తెచ్చారు. 'కాగ్' (జూా+) నివేదికల ప్రకారం సుమారు రూ.90 కోట్లు అనర్హులకు అందాయని పేర్కొన్నారు. కాగా, ప్రభుత్వ తరపున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్.. నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగానే ఉందని కోర్టుకు తెలిపారు. ఆగస్టు 5కి విచారణ వాయిదా..ఇరుపక్షాల వాదనల అనంతరం హైకోర్టు స్పందిస్తూ.. ఈ పథకాలపై తక్షణ స్టే (క్ష్మీఎఎవసఙ్ఖ్వ క్ష్ఖిఎ) ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే, నాలుగు వారాల్లోగా ఈ విషయమై పూర్తి వివరణతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది.

# అత్యాధునిక స్వదేశీ సాంకేతికతలకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం

**నేషనల్ డిఫెన్స్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్--2026లో మంత్రి శ్రీధర్‌బాబు**

**42 రక్షణ స్టార్టప్‌లు స్వదేశీ ఆవిష్కరణల ప్రదర్శన**



**బలగం టీవి, హైదరాబాద్**

స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, సాయుధ దళాలు కలిసి అత్యాధునిక స్వదేశీ సాంకేతికతలను అభివృద్ధి చేసే వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. బంజారాహిల్స్‌లోని టి వర్క్స్‌లో నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్--2026లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, సాయుధ దళాలు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు, డీఆర్‌డీవో, పరిశ్రమలు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, స్టార్టప్ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు.

డీప్‌టెక్ రంగంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా కొనసాగుతోందని, రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కాన్‌క్లేవ్‌లో టి వర్క్స్‌లో ఇంక్యుబేట్ అయిన 42 రక్షణ స్టార్టప్‌లు తమ సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించాయి. కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్లు, డ్రోన్లు, రొబోటిక్స్, ఏరోస్పేస్, రక్షణ ఎలక్ట్రానిక్స్, సిమ్యులేషన్స్, ఆధునిక తయారీ సాంకేతికత, బ్యాటరీ సాంకేతికత, అంతరిక్ష సాంకేతికత వంటి రంగాల్లో అభివృద్ధి చేసిన స్వదేశీ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రక్షణ రంగంలో స్టార్టప్‌ల పాత్ర, స్వదేశీకరణ, కొనుగోలు విధానాలు, భారత రక్షణ ఆవిష్కరణ వ్యవస్థ అభివృద్ధిపై ఉన్నత స్థాయి చర్చలు కూడా ఈ సదస్సులో జరిగాయి. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సంజయ్ జాజు, డాక్టర్ జి. సతీష్ రెడ్డి, లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్షే తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**లేకపోతే ఈనెల 20న విద్యార్థులతో మరో మిలియన్ మార్చ్**

**హెచ్చరించిన అన్ని పార్టీల నేతలు**



**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అన్ని పార్టీల నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 20న విద్యార్థులతో కలిసి మరోసారి మిలియన్ మార్చ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

సమావేశానికి మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు నెలకంటి సత్యం, ఎల్. రమణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జజుల శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్లు తదితరులు హాజరై విద్యార్థుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు.

వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షోభంలో పడిందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్లు, భారీ ప్రాజెక్టులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు మాత్రం నిధులు విడుదల చేయడంలో ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. విద్యను ప్రభుత్వాలు తమ ప్రాథమిక బాధ్యతగా కాకుండా వ్యాపారంగా చూస్తున్న పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో విద్యా రంగానికి తక్కువ కేటాయింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థి సంఘాలు చేపడుతున్న ఆందోళనలకు భారత కమ్యూనిస్టు పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కౌల జగన్నాథం, గజ్జల రమేష్ ముదిరాజ్, జాక్ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కో–చైర్మన్ కుల్కాచర్ల శ్రీనివాస్ గౌడ్, జి. నర్సింహ నాయక్, తారకేశ్వరి, ఇంద్రం, దేవిక, సత్యరాజ్ గౌడ్, కనకాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.70 కోట్ల 'వాట్సాప్ బాస్' ఫ్రాడ్..

**ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్!**

**ఎండీల పేర్లతో నకిలీ ప్రొఫైళ్లు.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్**

**బలగం టీవి, హైదరాబాద్**

కార్పొరేట్ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)ల పేరుతో వాట్సాప్‌లో నకిలీ ప్రొఫైళ్లు సృష్టించి, రూ. కోట్లు దోచుకుంటున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+–జూదీ) అధికారులు విజయవంతంగా రట్టు చేశారు. సంచలనం సృష్టించిన రూ. 4.70 కోట్ల 'వాట్సాప్ బాస్' ఫ్రాడ్‌కు పాల్పడిన కేసులో.. సైబర్ నేరగాళ్లకు కమీషన్ల కోసం బ్యాంక్ ఖాతాలను సమకూర్చిన ఇద్దరు కీలక ఏజెంట్లను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ భారీ సైబర్ మోసానికి సంబంధించిన వివరాలను టీజీ సీఎస్‌బీ డీజీ శిఖాగోయెల్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. బాధితుడు పనిచేస్తున్న కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ (వీణ) పేరు, ఆయన ఫోటోను దొంగిలించిన గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు.. వాట్సాప్‌లో ఒక నకిలీ ప్రొఫైల్‌ను సృష్టించారు. ఆ ప్రొఫైల్ నుంచి అత్యవసరమంటూ వచ్చిన సందేశాలను నిజమైన ఎండీ పంపినవేనని నమ్మిన బాధితుడు, వారు సూచించిన వివిధ బ్యాంక్ ఖాతాలకు విడతల వారీగా ఏకంగా రూ.4.7 కోట్లు బదిలీ చేశాడు. ఆ తర్వాత తాను మోసపోయానని గ్రహించి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నమ్మలేని మోసం వెలుగులోకి వచ్చింది.

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన టీజీ సీఎస్‌బీ పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ క్రమంలో నిందితులకు బ్యాంక్ అకౌంట్లను సరఫరా చేసిన ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన దోసపాటి కృష్ణసాయి, అలాగే హైదరాబాద్ కొత్తపేటలో నివాసముంటున్న ఖమ్మం జిల్లా సత్తుపల్లికే చెందిన మండవల్లి శివ నాగరాజులను అధికారులు పక్కా ప్లాన్‌తో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ ముఠా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు? ఇంకా ఎంతమందిని ఇలా 'బాస్ ఫ్రాడ్' పేరుతో ముంచారు? అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇలాంటి వాట్సాప్ మెసేజ్‌ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు బదిలీ చేసే ముందు ఫోన్ కాల్ ద్వారా నిర్ధారించుకోవాలని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన జర్నలిస్టులకు ఉద్యమకారుల గుర్తింపు ఇవ్వాలి

**టీజేఎఫ్**

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన జర్నలిస్టులను అధికారికంగా ఉద్యమకారులుగా గుర్తించాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) అధ్యక్షుడు పల్లె రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ కమిటీ చైర్మన్ కే. కేశవరావును బుధవారం టీజేఎఫ్ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఉద్యమకారుల గుర్తింపు కల్పించడం, వారి సంక్షేమానికి సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వారి కుటుంబాలకు తగిన ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేలా కమిటీ తరపున సిఫార్సులు చేయాలని టీజేఎఫ్ నేతలు కోరారు. జర్నలిస్టులు, ఉద్యమకారుల సమస్యలపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. ఈ అంశంపై కమిటీ చైర్మన్ కే. కేశవరావు సానుకూలంగా స్పందించారని టీజేఎఫ్ అధ్యక్షుడు పల్లె రవికుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో టీజేఎఫ్ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం మహేంద్రచారి, కార్యదర్శులు ముద్దం స్వామి, పాలకూరి రాజు, చంటి, కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'గగన్‌యాన్'లో మరో మైలురాయి.. ప్రధాన పారాచూట్ వ్యవస్థ పరీక్ష సక్సెస్!

**భూమిపైకి వ్యోమగాముల సురక్షిత ల్యాండింగ్‌కు లైన్ క్లియర్.. ఇస్రో, డీఆర్‌డీవో సంయుక్త విజయం**

**బలగం టీవి, హైదరాబాద్**

బెంగళూరు/షియోపూర్: భారత తొలి మానవ అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' (+ఖ్రస్త్రుఅఖ్రుఅ) మిషన్‌లో మరో అత్యంత కీలకమైన ఘట్టం విజయవంతంగా పూర్తయింది. అంతరిక్షంలోకి వెళ్లే మన వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో ప్రయాణించే 'క్రూ క్యాప్సూల్'ను సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చేందుకు అవసరమైన 'ప్రధాన పారాచూట్ వ్యవస్థ'ను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (క్ష్మీూక్ష్మఉ) విజయవంతంగా పరీక్షించింది. ఈ అద్భుత విజయంతో గగన్‌యాన్ మిషన్ ప్రయోగ దిశగా మరో భారీ అడుగు ముందుకు వేసింది.

మధ్యప్రదేశ్‌లోని షియోపూర్‌లో ఉన్న 'ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' డ్రాప్ జోన్‌లో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. దీనిని లిలి'ఇంటిగ్రేటెడ్ మెయిన్ పారాచూట్ ఎయిర్‌డ్రాప్ టెస్ట్ (క్ష్మీహీూ–05)'లిలిగా ఇస్రో పేర్కొంది. అంతరిక్షం నుంచి తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత గంటకు వేల కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చే క్రూ క్యాప్సూల్ వేగాన్ని నియంత్రించి, సముద్రంలో సురక్షితంగా ల్యాండ్ చేయడంలో ఈ పారాచూట్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి.

గగన్‌యాన్ క్రూ మాడ్యూల్‌లో మొత్తం 10 పారాచూట్లు ఉంటాయి. ఇవి కింది విధంగా నాలుగు వేర్వేరు దశల్లో రక్షణ కల్పిస్తాయి:

అపెక్స్ కవర్ సెపరేషన్: మొదట రెండు పారాచూట్లు క్యాప్సూల్ పైనున్న రక్షణ కవర్‌ను తొలగిస్తాయి.

డ్రోగ్ పారాచూట్లు: ఆ తర్వాత రెండు డ్రోగ్ పారాచూట్లు తెరుచుకుని క్యాప్సూల్‌ను గాల్లో స్థిరపరిచి వేగాన్ని తగ్గిస్తాయి.

పైలట్ పారాచూట్లు: అనంతరం మూడు పైలట్ పారాచూట్లు రంగంలోకి దిగి.. మెయిన్ పారాచూట్లను ఓపెన్ చేస్తాయి.

ప్రధాన పారాచూట్లు: చివరగా ఈ మూడు ప్రధాన పారాచూట్లు క్యాప్సూల్ వేగాన్ని పూర్తిగా సురక్షిత స్థాయికి తగ్గించి సముద్రంలో ల్యాండ్ అయ్యేలా చేస్తాయి.

భారత వైమానిక దళం విమానం నుంచి ప్రయోగం..

తాజా పరీక్షలో భాగంగా భారత వైమానిక దళానికి చెందిన భారీ 'క్ష్మీూ–76' రవాణా విమానం ద్వారా దాదాపు 2.5 కిలోమీటర్ల ఎత్తు నుంచి డమ్మీ బరువుతో కూడిన ప్రధాన పారాచూట్ వ్యవస్థను కిందికి వదిలారు. ముందుగా ఎక్స్‌ట్రాక్టర్, ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్లు అనుకున్న సమయానికి తెరుచుకున్నాయి. చివరిగా ప్రధాన పారాచూట్ విజయవంతంగా ఓపెన్ అయి.. ఆ డమ్మీ బరువు వేగాన్ని సురక్షిత స్థాయికి తగ్గించి ల్యాండ్ చేసింది.

గగన్‌యాన్ తొలి మానవరహిత ప్రయోగంలో ఎదురయ్యే అత్యధిక ఒత్తిడి పరిస్థితులను తట్టుకుని ఈ పారాచూట్ పని చేయగలదని ఈ పరీక్ష ద్వారా నిరూపితమైందని ఇస్రో శాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఇస్రో, డీఆర్‌డీవో (ఐక్ష్మణఉ), భారత వైమానిక దళం, భారత సైన్యం సంయుక్తంగా నిర్వహించిన ఈ పరీక్ష.. భారతీయులను అంతరిక్షంలోకి పంపే చారిత్రాత్మక మిషన్‌పై నమ్మకాన్ని రెట్టింపు చేసింది.

# టీఎంసీకి ఈడీ షాక్..

## రూ.440 కోట్ల బ్యాంకు ఖాతాలు స్తంభనం

**బలగం టీవి కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించిన అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ దర్యాప్తు చేపట్టింది. విచారణలో భాగంగా ఢిల్లీ–ఎన్‌సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లో ఐదు చోట్ల సోదాలు నిర్వహించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది.

ఈడీ ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, 2023 ఏప్రిల్ నుంచి 2026 జూన్ వరకు టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లు కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు దాని అనుబంధ సంస్థలకు బదిలీ అయినట్లు గుర్తించారు. అనంతరం రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. తరువాత వీటిని అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు ఈడీ వెల్లడించింది.ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ వ్యూహం అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన కొందరు రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు..



**-పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి**

**-ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులు చర్యలు తీసుకుంటూ.. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ సేవలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాల నియంత్రణ సాధ్యమని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పకుండా పాటించాలని గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు.. మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి నిలువ నీటిని ఉండకుండా చూడాలని పరిసరాలు పరిశుభ్రంగా చూసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎక్కడైనా జ్వరాల వ్యాప్తి ఉంటే వెంటనే ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని, కావాల్సిన మందులు వైద్యం అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ పక్కాగా చేయించాలని అన్నారు.అలాగే పట్టణాలు, గ్రామాల్లోని ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయాలని నీటి నాణ్యత పరీక్షలు చేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు .

అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆర్ఓ ప్లాంట్లు తనిఖీ చేయాలని సూచించారు. వైద్యులు తమ పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన అవగాహన కల్పించాలని ఆదేశించారు.మండల వైద్య అధికారులు అన్ని శాఖల అధికారులతో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు, అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని దీనిపై అవగాహన కల్పించాలని తెలిపారు.

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలపై అవగాహన కల్పించాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల నమోదు 100 శాతం చేయాలని, వారికి క్రమం తప్పకుండా పరీక్షలు వైద్యం, మందులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలు అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీలు అయ్యేలా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.అన్ని రకాల వ్యాక్సిన్ల పంపిణీ లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. టీబీ పరీక్షలు నిరంతరం చేయాలని నిర్ధారణ అయిన వారికి మందులు, పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్ సీ డీ స్క్రీనింగ్ పరీక్షలు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలని సీజనల్ వ్యాధులను నేపథ్యంలో కావలసిన మందులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆస్పత్రులకు వచ్చే వారికివ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించాలని సూచించారు.

**ఘన వ్యర్థాల నిర్వహణపై రూపొందించిన నమూనా ఆవిష్కరణ**

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ--2026 పై అవగాహన కల్పించేందుకు నాలుగు రంగుల చెత్త డబ్బాలతో చెత్తను వేరు చేసే విధానాన్ని సూచించే నమూనాను కలెక్టర్ ఆవిష్కరించారు.

చెత్తను తడి, పొడి, హానికరమైన, ప్రత్యేక చెత్తగా వేరు చేసి గ్రామ పంచాయితీ సిబ్బందికి అందించాలని కోరారు. చెత్తను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని, ఈ నియమాలను అందరూ పాటించాలన్నారు.సమీక్ష సమావేశం లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీసీ హెచ్ ఎస్ రవీందర్, మిషన్ భగీరథ ఈఈ లు అన్వర్, సుమలత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.




## పరస్పర రాజీ ద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతుంది

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

కోర్టులలోని కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుండి ఉపశమనం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ పై జిల్లా న్యాయవాదులు మరియు బ్యాంకర్లతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కేసుల త్వరితగతిన పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ ను18.07.2026 మరియు 21.11.2026 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని ఎన్.ఐ. యాక్ట్ (చెక్ బౌన్స్) కేసులలోని ఫిర్యాదుదారులు, ప్రత్యర్థులు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, న్యాయవాదులు మరియు సంబంధిత కక్షిదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి డి ఎల్ ఎస్ ఎ పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి మేఘన, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటయ్య, న్యాయవాదులు మరియు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత ఆధార్ సేవలు..

**- వినియోగించుకోవాలని ఎంఈవో రామకృష్ణ సూచన..**

**బలగం టీవీ, రుద్రంగి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆధార్ నమోదు, సవరణ సేవలు అందుబాటులో ఉన్నాయని ఎంఈవో రామకృష్ణ తెలిపారు. ఆధార్ ఆపరేటర్ వేల్పుల హరీష్ ఆధ్వర్యంలో ఈ సేవలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అలాగే కొత్త ఆధార్ నమోదులు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే పేరు, చిరునామా, జన్మతేది, మొబైల్ నంబర్ తదితర ఇతర వివరాల సవరణలకు యూఐడీఏఐ నిబంధనల ప్రకారం నామమాత్రపు రుసుము వర్తిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు గ్రామ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రామకృష్ణ కోరారు.

# వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి..



**-విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తీరని లోటని అన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి వేములవాడ ప్రాంతంతో మంచి అనుబంధం ఉందని,ప్రజా పథంలో బాగంగా మల్యాల గ్రామంలో 1737 కోట్లతో ఎత్తిపోతుల పథకం ద్వారా సాగు నీటి ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారని అన్నారు.2009 లో రుద్రంగి, జోగాపూర్, చందుర్తి ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని,ప్రజా ప్రభుత్వంలో మళ్ళీ కలికొట సూరమ్మ చెరువు, మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఎంఎండి నుండి వేములవాడ కు నీరు అందించారని,వరద కాల్వ, ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేశారని అన్నారు.అగ్రహారం లో ఎలాంటి కార్పస్ ఫండ్ లేకుండా సైన్స్ వింగ్ ఏర్పాటు చేశారని అన్నారు.వైఎస్ ఆర్ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని, అందుకే పేద ప్రజల ఆరాధ్య దైవంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని అన్నారు.

**రైతు సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రైతు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై రైతులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో సాగు పెట్టుబడుల భారం తగ్గి, రైతులకు ఆర్థికంగా ఎంతో ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.



## కాంగ్రెస్ గూటికి మాజీ ఉప సర్పంచ్ భూమిరెడ్డి

**మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**

**బలగం టీవీ, బోయినిపల్లి;**

చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల ముఖ్య నాయకులు హస్తం గూటికి చేరుకుంటున్నారు. ఇందులో భాగంగానే, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ అమిరిశెట్టి భూమిరెడ్డి బుధవారం రోజున బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అమిరిశెట్టి భూమిరెడ్డికి పార్టీ కండువా కప్పి,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పక్షపాత పాలన సాగుతోందన్నారు. చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామాల అభివృద్ధికి తాము చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి, నిబద్ధత గల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడం శుభపరిణామమన్నారు. పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తను, నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా కల్పించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం అమిరిశెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వాన్ని బలపరుస్తూ, మల్కాపూర్ గ్రామ ప్రగతికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య , పురుషోతంరెడ్డి,తిరుపతి రెడ్డి, లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మానాలలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు..



**- వైఎస్సార్ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు..**

**- ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు..**

**బలగం టీవీ, రుద్రంగి :**

దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను రుద్రంగి మండలం ఉమ్మడి మానాల, బడి తండా గ్రామంలోని సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, ఆయన ప్రజా సంక్షేమ పాలనను, సేవలను స్మరించుకున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 108, 104 అత్యవసర వైద్య సేవలు వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ తూమ్ జలపతి, రిటైర్డ్ ఏడీఈ భూక్యా లక్ష్మన్ నాయక్, మానాల ఉపసర్పంచ్ దాసరి అశోక్, బడితండా వీడీసీ చైర్మన్ మదన్ నాయక్, రూపుల నాయక్ తండా సర్పంచ్ జవహర్ లాల్ నాయక్, ఉపసర్పంచ్ తిరుపతి నాయక్, అడ్డబోర్ తండా సర్పంచ్ మంజుల రాజు నాయక్, వీరున్ తండా సర్పంచ్ మంజుల రాజు నాయక్, చింతామణి తండా సర్పంచ్ గంగాధర్ నాయక్, చందులాల్, ధరశింగ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సనుగులలో ఘనంగా పోచమ్మ బోనాల మహోత్సవం..

**బలగం టీవీ, రుద్రంగి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామంలో బుధవారం అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామదేవత పోచమ్మ అమ్మవారికి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకపోకలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# ఈజిప్ట్ పై అర్జెంటీనా గెలుపు



**బలగం టీవీ, హైదరాబాద్**

ఫిఫా వరల్డ్‌కప్‌లో అనూహ్య రీతిలో అర్జెంటీనా 3–2 గోల్స్ తేడాతో ఈజిప్ట్‌పై గెలిచిన విషయం తెలిసిందే. ఓ దశలో 0–2 గోల్స్ తేడాతో వెనుకబడ్డ అర్జెంటీనా.. ఆఖరి నిమిషాల్లో ప్రత్యర్థిని స్టన్ చేసింది. అయితే మ్యాచ్ ముగిసిన సమయంలో.. ఈజిప్ట్ కోచ్ హోసమ్ హసన్, అర్జెంటీనా కెప్టెన్ లియోనిల్ మెస్సీ(ూఱశీఅవశ్రీ వీవంంఱ) మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మైదానంలోని టచ్‌లైన్ వద్ద .. ఈజిప్ట్ కోచ్ దూకుడుగా ప్రవర్తించారు. మిగితా కోచింగ్ సిబ్బంది కూడా మెస్సీపై దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే ఆ కోచింగ్ స్టాఫ్ వ్యక్తికి రెడ్‌కార్డ్ జారీ చేశారు. అర్జెంటీనా స్టన్నింగ్ రీతిలో నెగ్గడంతో.. మైదానంలో నాటకీయ పరిణామం చోటుచేసుకున్నది. ఈజిప్ట్ కోచ్ హసన్ ఓ దశలో తన చేతులతో ఓ విభిన్నమైన సంకేతాన్ని చేశారు. అర్జెంటీనా ప్లేయర్ మెసీపై దూసుకెళ్లే ప్రయత్నం చేస్తూ.. తన చేతులను ‌శ తరహాలో క్రాస్‌లో పెట్టి నిరసన వ్యక్తం చేశాడు. మెస్సీని ఉద్దేశిస్తూ ఈజిప్ట్ కోచ్ నిరసన వ్యక్తం చేయడంతో.. అక్కడే ఉన్న ఫిఫా మ్యాచ్ అఫీషియల్స్ అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ ఘటనకు చెందిన వీడియోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

ఫైనల్ విజిల్ తర్వాత టచ్‌లైన్ వద్ద ఉన్న హసన్ దిశగా మెస్సీ వెళ్లాడు. అయితే ఆ ఇద్దరి మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో తెలియదు. కానీ ఈజిప్ట్ కోచ్ తన చేతులను X రూపంలో పెట్టి నిరసన వ్యక్తం చేశారు. మెస్సీపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినట్లు ఈజిప్ట్ కోచ్‌పై ఆరోపణలు వస్తున్నాయి. అతనిపై ఫిఫా నియమావళి ప్రకారం చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ ఘటనకు చెందిన ఆడియోను రిలీజ్ చేయలేదు. హసన్ ఇచ్చిన సంకేతం అర్థం కావడం లేదు అని ఫిఫా, ఈజిప్ట్ ఫుట్‌బాల్ సంఘం పేర్కొన్నది. మెస్సీ, హసన్ మధ్య గొడవ జరుగుతున్న సమయంలోనే ఈజిప్ట్ కోచింగ్ స్టాఫ్ అక్కడకు చేరుకున్నది. ఓ సభ్యుడు తన సహనాన్ని కోల్పోయి.. మెస్సీ మీదకు దూసుకెళ్లాడు. ఆ వెంటనే అర్జెంటీనా ప్లేయర్లు వచ్చి మెస్సీని చుట్టుముట్టారు. మ్యాచ్ అఫీషియల్స్, సెక్యూర్టీ సిబ్బంది కూడా చేరుకున్నారు.

రెండు గోల్స్‌తో లీడింగ్‌లో ఉన్న ఈజిప్ట్ .. ఆఖరి నిమిషాల్లో షాక్ అయ్యింది. అర్జెంటీనా తేరుకుని వెంటవెంటనే గోల్స్ చేయడంతో ఈజిప్ట్ 3–2 తేడాతో ఖంగుతిన్నది. అయితే మ్యాచ్ రిఫరీలు అర్జెంటీనాకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఈజిప్ట్ ఆరోపించింది. భారీ అప్‌సెట్ తప్పదనుకున్న తరుణంలో.. మెస్సీ సేన అనూహ్య రీతిలో పరాభవం నుంచి గట్టెక్కింది. దీంతో ఈజిప్ట కోచ్‌తో సహా ప్లేయర్లు కూడా అర్జెంటీనాపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమకు అన్యాయం చేశారని ఈజిప్ట్ కోచ్ ఆరోపించారు. ఈ వరల్డ్‌కప్‌కు చెందిన మిగితా మ్యాచ్‌లను ఇక చూడబోనని ఈజిప్ట్ కోచ్ తెలిపారు.

# ఈజిప్ట్ కోచ్ వర్సెస్ మెస్సీ.. మైదానంలో తీవ్ర ఉద్రిక్తత..




**బలగం టీవీ, హైదరాబాద్**

ఫిఫా వరల్డ్‌కప్‌లో అనూహ్య రీతిలో అర్జెంటీనా 3–2 గోల్స్ తేడాతో ఈజిప్ట్‌పై గెలిచిన విషయం తెలిసిందే. ఓ దశలో 0–2 గోల్స్ తేడాతో వెనుకబడ్డ అర్జెంటీనా.. ఆఖరి నిమిషాల్లో ప్రత్యర్థిని స్టన్ చేసింది. అయితే మ్యాచ్ ముగిసిన సమయంలో.. ఈజిప్ట్ కోచ్ హోసమ్ హసన్, అర్జెంటీనా కెప్టెన్ లియోనిల్ మెస్సీ(ూఱశీఅవశ్రీ వీవంంఱ) మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మైదానంలోని టచ్‌లైన్ వద్ద .. ఈజిప్ట్ కోచ్ దూకుడుగా ప్రవర్తించారు. మిగితా కోచింగ్ సిబ్బంది కూడా మెస్సీపై దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే ఆ కోచింగ్ స్టాఫ్ వ్యక్తికి రెడ్‌కార్డ్ జారీ చేశారు. అర్జెంటీనా స్టన్నింగ్ రీతిలో నెగ్గడంతో.. మైదానంలో నాటకీయ పరిణామం చోటుచేసుకున్నది. ఈజిప్ట్ కోచ్ హసన్ ఓ దశలో తన చేతులతో ఓ విభిన్నమైన సంకేతాన్ని చేశారు. అర్జెంటీనా ప్లేయర్ మెసీపై దూసుకెళ్లే ప్రయత్నం చేస్తూ.. తన చేతులను ‌శ తరహాలో క్రాస్‌లో పెట్టి నిరసన వ్యక్తం చేశాడు. మెస్సీని ఉద్దేశిస్తూ ఈజిప్ట్ కోచ్ నిరసన వ్యక్తం చేయడంతో.. అక్కడే ఉన్న ఫిఫా మ్యాచ్ అఫీషియల్స్ అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ ఘటనకు చెందిన వీడియోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

ఫైనల్ విజిల్ తర్వాత టచ్‌లైన్ వద్ద ఉన్న హసన్ దిశగా మెస్సీ వెళ్లాడు. అయితే ఆ ఇద్దరి మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో తెలియదు. కానీ ఈజిప్ట్ కోచ్ తన చేతులను X రూపంలో పెట్టి నిరసన వ్యక్తం చేశారు. మెస్సీపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినట్లు ఈజిప్ట్ కోచ్‌పై ఆరోపణలు వస్తున్నాయి. అతనిపై ఫిఫా నియమావళి ప్రకారం చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆ ఘటనకు చెందిన ఆడియోను రిలీజ్ చేయలేదు. హసన్ ఇచ్చిన సంకేతం అర్థం కావడం లేదు అని ఫిఫా, ఈజిప్ట్ ఫుట్‌బాల్ సంఘం పేర్కొన్నది. మెస్సీ, హసన్ మధ్య గొడవ జరుగుతున్న సమయంలోనే ఈజిప్ట్ కోచింగ్ స్టాఫ్ అక్కడకు చేరుకున్నది. ఓ సభ్యుడు తన సహనాన్ని కోల్పోయి.. మెస్సీ మీదకు దూసుకెళ్లాడు. ఆ వెంటనే అర్జెంటీనా ప్లేయర్లు వచ్చి మెస్సీని చుట్టుముట్టారు. మ్యాచ్ అఫీషియల్స్, సెక్యూర్టీ సిబ్బంది కూడా చేరుకున్నారు.

రెండు గోల్స్‌తో లీడింగ్‌లో ఉన్న ఈజిప్ట్ .. ఆఖరి నిమిషాల్లో షాక్ అయ్యింది. అర్జెంటీనా తేరుకుని వెంటవెంటనే గోల్స్ చేయడంతో ఈజిప్ట్ 3–2 తేడాతో ఖంగుతిన్నది. అయితే మ్యాచ్ రిఫరీలు అర్జెంటీనాకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఈజిప్ట్ ఆరోపించింది. భారీ అప్‌సెట్ తప్పదనుకున్న తరుణంలో.. మెస్సీ సేన అనూహ్య రీతిలో పరాభవం నుంచి గట్టెక్కింది. దీంతో ఈజిప్ట కోచ్‌తో సహా ప్లేయర్లు కూడా అర్జెంటీనాపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమకు అన్యాయం చేశారని ఈజిప్ట్ కోచ్ ఆరోపించారు. ఈ వరల్డ్‌కప్‌కు చెందిన మిగితా మ్యాచ్‌లను ఇక చూడబోనని ఈజిప్ట్ కోచ్ తెలిపారు.

# వరల్డ్‌కప్ రిగ్గింగ్ అయింది..

- **ఫిఫా, మెస్సీలపై ఈజిప్ట్ కోచ్ సంచలన ఆరోపణలు!‘**
- **అర్జెంటీనా కోసమే టోర్నీ నిర్వహిస్తున్నారు’..**

**ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హోసమ్ హసన్ తీవ్ర విమర్శలు..**

**బలగం టీవీ, హైదరాబాద్**



జూలై 8: ఫిఫా వరల్డ్‌కప్‌లో అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో పరాజయం తర్వాతి ఈజిప్ట్ కోచ్ హోసమ్ హసన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వరల్డ్‌కప్ టోర్నమెంట్ పూర్తిగా రిగ్గింగ్‌కు గురైందంటూ ఆయన తీవ్ర ఆరోపణలు గుప్పించారు. మంగళవారం అట్లాంటా స్టేడియంలో జరిగిన థ్రిల్లర్ మ్యాచ్‌లో అర్జెంటీనా 3–2 గోల్స్ తేడాతో ఈజిప్ట్‌ను ఓడించి క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఓ దశలో 0–2తో వెనుకబడిన అర్జెంటీనా.. ఆఖరి 13 నిమిషాల్లో రోమిరో, మెస్సీ, ఫెర్నాండేజ్ కొట్టిన మెరుపు గోల్స్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసి విజయం సాధించింది. అయితే ఈ విజయం వెనుక భారీ అక్రమాలు జరిగాయంటూ ఈజిప్ట్ మేనేజ్‌మెంట్ మండిపడుతోంది. మెస్సీ కోసమే ఫిఫా ప్రయత్నాలు: హసన్మ్యాచ్ ముగిసిన అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కోచ్ హోసమ్ హసన్ మాట్లాడుతూ.. “ఈ మ్యాచ్‌పై బాహ్య ఒత్తిళ్లు స్పష్టంగా పనిచేశాయి. టోర్నమెంట్ ముగిసే వరకు ఎలాగైనా లియోనెల్ మెస్సీ పోటీల్లో ఉండాలన్నదే ఫిఫా ఉద్దేశంలా కనిపిస్తోంది. అందుకే మ్యాచ్‌లోని అనేక నిర్ణయాలు ఆ ప్రభావానికి గురయ్యాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా కన్నా మా జట్టు అన్ని రంగాల్లో అద్భుతంగా ఆడింది. కానీ వరల్డ్ ఛాంపియన్‌ను టోర్నీలో నిలపాలనే నిర్వాహకులు కొన్ని పక్షపాత నిర్ణయాలు తీసుకున్నారు. ఫుట్‌బాల్ ఆటలో టెక్నికల్ అంశాల కన్నా.. ఇప్పుడు ఇలాంటి బయటి అంశాలే ఫలితాన్ని శాసిస్తున్నాయి” అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాూక్మ్ర చెకింగ్ లేదు.. మాకు అన్యాయం చేశారు!

మ్యాచ్ సందర్భంగా రిఫరీల తీరును తప్పుబడుతూ హసన్ పలు ఉదాహరణలను లేవనెత్తారు. “ఆటలో కనీస మర్యాద, ఫెయిర్‌నెస్ లేకుండా పోయింది. మాకు రావాల్సిన స్పష్టమైన పెనాల్టీని ఇవ్వలేదు సరే కదా.. కనీసం వీఏఆర్ (వాూక్మ్ర) చెకింగ్ కూడా చేయలేదు. మా ప్లేయర్ షర్టును ప్రత్యర్థి ఆటగాడు లాగేసినా రిఫరీలు పట్టించుకోలేదు. ఒక దశలో మా జట్టు చేసిన గోల్‌ను మాత్రం వీఏఆర్ ద్వారా అడ్డుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో మాకు తీవ్ర అన్యాయం జరిగింది, ఎక్కడా న్యాయం జరగలేదు” అని హసన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిఫా యాక్షన్.. ఈజిప్ట్‌కు భారీ జరిమానా?

ప్రపంచ క్రీడా వేదికపై ఫుట్‌బాల్ గవర్నింగ్ బాడీ అయిన ‘ఫిఫా’ (ఖీక్మీఖీూ) పరువుకు భంగం కలిగించేలా, టోర్నీ నిష్పాక్షికతను ప్రశ్నిస్తూ ఈజిప్ట్ మేనేజర్ హసన్ చేసిన ఈ తీవ్ర వ్యాఖ్యలపై ఫిఫా సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం అధికారిక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఇలాంటి ఆరోపణలు చేసినందుకు గాను ఈజిప్ట్ కోచ్‌తో పాటు ఆ దేశ ఫుట్‌బాల్ అసోసియేషన్‌పై ఫిఫా క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉందని, భారీగా జరిమానా విధించే సంకేతాలు ఉన్నాయని క్రీడా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# క్వార్టర్స్‌లోకి స్విట్జర్లాండ్.. 72 ఏళ్ల తర్వాత రికార్డు!





- **కొలంబియాపై 4-3 తేడాతో విజయం..**
- **క్వార్టర్ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాతో ఢీ**

**బలగం టీవీ, హైదరాబాద్**

కన్సాస్ సిటీ: ఫిఫా వరల్డ్‌కప్‌లో మంగళవారం రాత్రి మరో ఉత్కంఠభరిత పోరు సాగింది. హోరాహోరీగా సాగిన రౌండ్–16 మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ జట్టు పెనాల్టీ షఉటౌట్ ఆధారంగా కొలంబియాపై లీడ్ సాధించి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. నిర్ణీత సమయంతో పాటు, ఎక్స్‌ట్రా టైంలోనూ ఇరు జట్లు గోల్స్ చేయలేకపోవడంతో మ్యాచ్ 0–0తో డ్రాగా ముగిసింది. అయితే ఆ తర్వాత ఉత్కంఠ రేపిన పెనాల్టీ షఉటౌట్‌లో మాత్రం స్విస్ జట్టు 4–3 గోల్స్ తేడాతో కొలంబియాను కంగుతినిపించింది.

**హిస్టారికల్ విక్టరీ.. వర్గాస్ మెరుపు గోల్!**

స్విట్జర్లాండ్ ఫుట్‌బాల్ చరిత్రలో ఇది అత్యంత కీలకమైన విజయం. ఎందుకంటే ఆ జట్టు 1954 వరల్డ్‌కప్ తర్వాత మళ్లీ ఇప్పటివరకు (దాదాపు 72 ఏళ్లుగా) మెగా టోర్నీలో క్వార్టర్స్ చేరలేదు. షఉటౌట్‌లో లభించిన చివరి, అత్యంత నిర్ణయాత్మక పెనాల్టీ అవకాశాన్ని స్విస్ స్టార్ ప్లేయర్ రూబెన్ వర్గాస్ అద్భుతమైన గోల్‌గా మలచడంతో స్విట్జర్లాండ్ క్యాంప్‌లో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ మ్యాచ్‌లో స్టాపేజ్ టైంలో సబ్‌స్టిట్యూట్‌గా ఎంట్రీ ఇచ్చిన వర్గాస్.. జట్టును విజేతగా నిలిపి హీరో అయ్యాడు.

**కొలంబియా ప్లేయర్ల మిస్ ఫైర్..**

షఉటౌట్‌లో కొలంబియా ఆటగాళ్లు తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు. ఆ జట్టు కీలక ప్లేయర్లు డేవిన్సన్ సాంచేజ్, కూచో హెర్నాండేజ్‌లు పెనాల్టీలను గోల్స్‌గా మలచడంలో ఘోరంగా విఫలమయ్యారు. దీంతో స్విట్జర్లాండ్ గెలుపు మరింత సులువయింది. నిజానికి స్విస్ జట్టులో అత్యంత కీలకమైన అటాకింగ్ ప్లేయర్ జోహన్ మన్‌జంబీ మోకాలి గాయం (ఖఅవవ క్ష్మ్రఅయిబతీఎ) కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కావడంతో ఆ జట్టు మైదానంలో తీవ్ర ఇబ్బందులు పడింది. అయినప్పటికీ పట్టు వదలకుండా ఆడి విజయాన్ని సొంతం చేసుకుంది.

**శనివారం ‘మెస్సీ’ సేనతో కొట్లాట!**

క్వార్టర్ ఫైనల్‌కు చేరిన స్విట్జర్లాండ్.. తదుపరి పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాతో తలపడనుంది. ఈజిప్ట్‌ను ఓడించి క్వార్టర్స్ చేరిన మెస్సీ సేనతో స్విస్ జట్టు తలపడనున్న ఈ హై–వోల్టేజ్ మ్యాచ్ మిస్సోరీలోని కన్సాస్ సిటీలో శనివారం జరగనుంది. మరి ఈ మ్యాచ్‌లో స్విస్ జట్టు ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

# ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సౌరభ్ గంగూలీ..

## ‘దాదా’కు అరుదైన గౌరవం!

**54వ పుట్టినరోజునాడే దక్కిన అద్భుత బహుమతి..**

**ఐసీసీ, జై షాలకు ధన్యవాదాలు తెలిపిన మాజీ కెప్టెన్**

**బలగం టీవీ, హైదరాబాద్**



భారత క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరైన ‘దాదా’ సౌరభ్ గంగూలీకి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ‘ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్’ (క్ష్మీజజ ఝశ్రీశ్రీ శీట ఖీఝఎవ)లో ఆయనకు చోటు లభించింది. బుధవారం (జులై 8) గంగూలీ తన 54వ పుట్టినరోజును జరుపుకుంటున్న తరుణంలో.. అదే రోజున ఐసీసీ ఈ ప్రకటన చేయడం విశేషం. స్కాట్లాండ్ వేదికగా జులై 8 నుంచి 11 వరకు జరగనున్న ఐసీసీ బోర్డు సమావేశాలు ముగిసిన అనంతరం గంగూలీ పేరును అధికారికంగా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చనున్నారు.

**గొప్ప గౌరవంగా భావిస్తున్నా: గంగూలీ**

ఈ అరుదైన పురస్కారంపై సౌరభ్ గంగూలీ ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఐసీసీ బోర్డుతో పాటు ఐసీసీ ఛైర్మన్ జై షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. “నన్ను హాల్ ఆఫ్ ఫేమ్?లో చేర్చినందుకు ఐసీసీకి, బోర్డు ఛైర్మన్ జై షాకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది నాకు దక్కిన గొప్ప గౌరవం. ఇప్పటివరకు ఈ జాబితాలో చోటు దక్కించుకున్న దిగ్గజ భారతీయులలో నేనూ ఒకడిని కావడం, ప్రపంచ క్రికెట్ చరిత్రలోని గొప్ప వ్యక్తుల పేర్ల పక్కన నా పేరు కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉంది” అని దాదా పేర్కొన్నారు.

**హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేరిన 12వ భారతీయుడు**

క్రికెట్ ఆటకు సౌరభ్ గంగూలీ అందించిన అద్భుతమైన సేవలకు గాను ఐసీసీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. కాగా, ఈ ఘనత సాధించిన భారత క్రికెటర్ల జాబితాలో గంగూలీ 12వ ఆటగాడిగా నిలిచారు.

ఇప్పటివరకు ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నిలిచిన భారత వీరులు:
సునీల్ గావస్కర్ (2009)
బిషన్ సింగ్ బేడీ (2009)
కపిల్ దేవ్ (2009)
అనిల్ కుంబ్లే (2015)
రాహుల్ ద్రవిడ్ (2018)
సచిన్ తెందుల్కర్ (2019)
వినూ మన్కడ్ (2021)
డాయానా ఎడుల్జీ (2023)
వీరేంద్ర సెహ్వాగ్ (2023)
నీతూ డేవిడ్ (2024)
సౌరభ్ గంగూలీ (2026)

భారత క్రికెట్‌లో సరికొత్త దూకుడును నేర్పి, యువ ఆటగాళ్లను ప్రోత్సహించి టీమిండియా తలరాతను మార్చిన ‘బెంగాల్ టైగర్’కు ఈ గౌరవం దక్కడం పట్ల దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు, మాజీ ఆటగాళ్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# నేడు ఎలిమినేటర్, క్వాలిఫయర్ మ్యాచ్‌లు

**బలగం టీవీ, హైదరాబాద్**

టీజీ 20 లీగ్‌లో కీలక మ్యాచ్?లకు సమయం ఆసన్నమైంది. దాదాపు నెల కిందట 8 జట్లతో ప్రారంభమైన ఈ టోర్నీలో సగం జట్లు ఎలిమినేట్ అయిపోయాయి. మిగిలిన నాలుగు జట్ల మధ్యలో నాకౌట్ మ్యాచ్?లు జరగనున్నాయి. గురువారం తొలుత ఎలిమినేటర్, సాయంత్రం క్వాలిఫయర్?? మ్యాచ్?లు జరగనున్నాయి. ఈ క్రమంలో ఈ మ్యాచ్?ల వివరాలపై ఓ లుక్కేద్దామా?

**క్వాలిఫయర్‌పైనే!**

తెలుగు క్రికెట్ ప్రేక్షకుల అందరి దృష్టి గురువారం సాయంత్రం జరగనున్న క్వాలిఫయర్ మ్యాచ్?పైనే నెలకొంది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ – అన్విత ఖమ్మం ఏసెస్ జట్లు తలపడనున్నాయి. ఇందులో హైదరాబాద్ జట్టే ఫేవరెట్?గా బరిలోకి దిగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్రూప్? దశలో ఆడిన ఏడు మ్యాచ్?ల్లోనూ విజయం సాధించి ఇక్కడ దాకా రావడమే అందుకు కారణం. కెప్టెన్ అభిరథ్ రెడ్డి సారథ్యంలో ఈ ఛాంపియన్స్? జట్టు అన్ని విభాగాల్లో బలంగా ఉంది.మరోవైపు ఖమ్మం జట్టు కూడా పటిష్ఠంగా ఉంది. టాపార్డర్ బ్యాటర్ కొడిమెల హిమతేజ అద్భుతంగా రాణిస్తున్నాడు. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ అతడి వద్దే ఉంది. ఇక కెప్టెన్ మిలింద్, వాఫి కచ్చి, వేద్ రెడ్డి బౌలింగ్?లో రాణిస్తున్నారు. దీంతో ఈ మ్యాచ్ ఆసక్తిగా ఉండే ఛాన్స్ ఉంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన జట్టు నేరుగా ఫైనల్?కు దూసుకెళ్తుంది. ఇక ఓడిన జట్టుకు ఫైనల్ చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. ఆ టీమ్ క్వాలిఫయర్ 2కు వెళ్తుంది.

**ఎలిమినేటర్ లో వీళ్లు!**

ఇక గురువారం తొలుత జరిగే ఎలిమినేటర్? మ్యాచ్?లో కరీంనగర్ డైమండ్స్– రంగారెడ్డి రైజర్స్? తలపడనున్నాయి. ఈ రెండు జట్లు కూడా లీగ్ దశలో చెరో నాలుగేసి మ్యాచ్?ల్లో నెగ్గాయి. దీంతో చెరో 8 పాయింట్లతో నాకౌట్ దశకు అర్హత సాధించాయి. అయితే అనురాగ్ నల్గొండ నైట్? జట్టు కూడా 8 పాయింట్లు సాధించినప్పటికీ మెరుగైన రన్?రేట్ కారణంగా కరీంనగర్, రంగారెడ్డి ముందంజ వేశాయి. దీంతో నల్గొండ ఎలిమినేట్ అయ్యింది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ విషయానికొస్తే, కరీంనగర్?కు ఆ జట్టు కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ బలం. అతడితోపాటు బౌలింగ్?లో శుభమ్ శర్మ నిలకడగా రాణిస్తుండడం ఆ జట్టుకు కొలిసొచ్చేదే. ఇక రంగారెడ్డి విషయానికొస్తే, అరుణ్ జార్జ్, ఆదిత్య లాంటి బ్యాటర్లతో బలంగా ఉంది. లీగ్ స్టేజ్ ఆఖరి మ్యాచ్?లో వరంగల్?పై విధ్వంసం సృష్టించి ఫామ్?లో ఉన్నారు.

# ఐపీఎల్ పిచ్‌లు బ్యాటర్ల పరధామం..

**ఇంగ్లండ్‌లో ఆట వేరే**

**జోఫ్రా ఆర్చర్**

**వైభవ్ సూర్యవంశీతో వైరంపై ఇంగ్లండ్ స్పీడ్‌స్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**బలగం టీవీ, హైదరాబాద్**




భారత్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన అనంతరం ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఐపీఎల్ (క్ష్మ్రూ) లో ఉండే పిచ్‌లు, పరిస్థితులు పూర్తిగా బ్యాటర్లకే అనుకూలంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఆర్చర్ (3 వికెట్లు), జోష్ టంగ్ (4 వికెట్లు) ధాటికి భారత్ కేవలం 76 పరుగులకే ఆలౌట్ అయి, 125 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న విషయం తెలిసిందే. పరుగులు పరంగా టీ20ల్లో భారత్‌కు ఇదే అత్యంత పెద్ద ఓటమిగా రికార్డైంది. ఇక్కడ బౌలర్లకు కొంచెం వెసులుబాటు ఉంటుంది!మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆర్చర్ మాట్లాడుతూ.. “ఐపీఎల్‌లో బౌలింగ్ చేయడం కంటే ఇంగ్లండ్‌లో బౌలింగ్ చేయడమే సహజంగా అనిపిస్తుంది. భారత్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా సులభంగా ఉండటమే కాకుండా బౌండరీలు కూడా చాలా చిన్నవిగా ఉంటాయి. అందువల్ల అక్కడ బౌలర్లు ప్రతి బంతినీ ఎంతో పక్కాగా వేయాల్సి ఉంటుంది. కానీ ఇంగ్లండ్‌లో పరిస్థితులు వేరు. ఇక్కడ మంచి లెంగ్త్‌లో నేరుగా బంతులు వేస్తే సరిపోతుంది, బౌలర్ల తప్పులకు కొంచెం మార్జిన్ దొరుకుతుంది. ఐపీఎల్‌లో 200 పరుగులు చేసినా సేఫ్ కాదు, కానీ ఇక్కడి పిచ్‌పై 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాలంటే ప్రత్యర్థి జట్టు అత్యంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంటుంది” అని విశ్లేషించారు. మా విజయం వెనుక కేవలం వేగమే లేదు..భారత బ్యాటర్లు ఇంగ్లండ్ బౌలర్ల వేగానికి తలవంచారా? అన్న ప్రశ్నకు ఆర్చర్ భిన్నంగా సమాధానమిచ్చారు. “మా విజయానికి కేవలం వేగమే కారణం కాదు. మేం అనుకున్న ప్రణాళికలను మైదానంలో పక్కాగా అమలు చేశాం. మాంచెస్టర్‌లోనూ బాగానే బౌలింగ్ చేసినా అక్కడ వికెట్లు దక్కలేదు. ఇక్కడ మా బౌలర్లంతా సమిష్టిగా రాణించి వికెట్లు తీశారు. పైగా ట్రెంట్‌బ్రిడ్జ్‌లో గాలి ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల బంతులు మరింత వేగంగా దూసుకొచ్చినట్లు అనిపించి ఉండొచ్చు” అని పేర్కొన్నారు. వైభవ్‌తో పోరు.. ఇప్పుడు ఇద్దరం ఈక్వల్!ఈ సిరీస్‌లో భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ, ఆర్చర్ మధ్య ఆసక్తికర పోరు నడుస్తోంది. మాంచెస్టర్ మ్యాచ్‌లో ఆర్చర్ వేసిన తొలి బంతికే వైభవ్ సిక్స్ కొట్టగా.. ఇక్కడ ట్రెంట్‌బ్రిడ్జ్‌లో మాత్రం ఆర్చర్ వేసిన 145 కిలోమీటర్ల వేగవంతమైన బౌన్సర్‌కు గ్లోవ్స్ తగిలి కీపర్ క్యాచ్‌గా వైభవ్ (13) వెనుదిరిగాడు. దీనిపై ఆర్చర్ నవ్వుతూ స్పందిస్తూ.. “ప్రస్తుతానికి ఇద్దరం సమానమయ్యాం (క్ష్మీ’ం వజవవఅ అశీఎ). సిరీస్‌లో ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. చివరికి మా ఇద్దరిలో ఎవరు మెరుగ్గా నిలుస్తారో చూద్దాం.. మే ద బెస్ట్ మ్యాన్ విన్” అంటూ సవాల్ విసిరారు. కాగా, సిరీస్‌లో నిలవాలంటే భారత్ తప్పక గెలవాల్సిన నాలుగో టీ20 గురువారం బ్రిస్టల్‌లో జరగనుంది.

# వస్తున్నాం..కొడుతున్నాం



## 'లెనిన్' విజయంపై నాగార్జున ధీమా

ఈ కథలో ఉండే బాధని అఖిల్ తన జీవితంలోనూ ఎదుర్కొన్నాడు. నేను నిర్మాతను కాబట్టి ఈ సినిమా గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నా. షూటింగ్ టైంలోనే ఫుటేజ్ చూపించారు. ఇదొక గొప్ప సినిమా అవుతుందని అప్పుడే అనుకున్నా' అన్నారు అగ్ర నటుడు అక్కినేని నాగార్జున. ఆయన తనయుడు అఖిల్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'లెనిన్' ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. మురళీకిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు. 'నేను ఇంతగా ఇన్‌వాల్వ్ అయి చేసిన చివరి చిత్రం 'మనం'. అది నాన్న కోసం చేశాను. ఇప్పుడు నా కొడుకు కోసం 'లెనిన్' చేశాను. ప్రేమతో, ఇష్టంతో చేసిన ఈ చిత్రానికి ప్రేక్షకులు కూడా అదే ప్రేమను తిరిగి ఇస్తారని ఆశిస్తున్నా. ఈ సినిమాలో కొత్త అఖిల్‌ను చూడబోతున్నారు. భావోద్వేగాలు పండించడం మొదలుకొని డైలాగ్ డెలివరీ వరకు అఖిల్ కొత్తగా కనిపిస్తాడు. సినిమా చూసిన కాన్ఫిడెన్స్‌తో చెప్తున్నా. ఈ నెల 10న వస్తున్నాం.. కొడుతున్నాం.. మనోడు కొడుతున్నాడు' అని నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. మన మూలాలకు దగ్గరగా ఉండే కథ ఇదని, అంతటా పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయని హీరో అఖిల్ అన్నారు. ఈ సినిమాలో అఖిల్ మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపిస్తాడని, అదే సినిమాకు ప్లస్‌పాయింట్ అని, నాగార్జునగారు చెప్పినట్టే హిట్ కొట్టబోతున్నామని సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. అఖిల్ తొలిసారి గ్రామీణ యువకుడి పాత్రలో నటించిన చిత్రమిదని, ఈ సినిమా విషయంలో నాగార్జునగారి సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్ర సంగీత దర్శకుడు తమన్, కథానాయిక భాగ్యశ్రీ బోర్సే తదితరులు మాట్లాడారు.

# ప్రభాస్ 'ఫౌజీ' సెట్స్‌లో తీవ్ర విషాదం..






## ఐసీయూలో ప్రాణాపాయ స్థితిలో సీనియర్ యాక్టర్!

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఫౌజీ' షూటింగ్ సెట్స్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ సినిమా షెడ్యూల్‌లో పాల్గొన్న ప్రముఖ నటుడు రాజేష్ శర్మ ప్రమాదానికి గురయ్యారు. ఒక విషపురుగు కుట్టడం, దానిని ప్రాథమికంగా నిర్లక్ష్యం చేయడంతో ఆయన పరిస్థితి విషమించి ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ వార్త టాలీవుడ్, బాలీవుడ్ చిత్ర పరిశ్రమల్లో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. రామోజీ ఫిల్మ్ సిటీలో 'ఫౌజీ' చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. రాజేష్ శర్మ తనకు సంబంధించిన షూటింగ్ ముగించుకుని, సెట్స్‌లోనే తోటి టెక్నీషియన్లతో సరదాగా మాట్లాడుతుండగా.. అకస్మాత్తుగా ఒక పురుగు ఆయన కుడికాలి పాదంపై కుట్టింది. తొలుత అది సాధారణ కీటకమేనని భావించిన ఆయన పెద్దగా పట్టించుకోలేదు. అయితే, సుమారు ఆరు గంటల తర్వాత అసలు కథ మొదలైంది. ఆయనకు కుడికాలితో పాటు ఒళ్లంతా తీవ్రమైన నొప్పులు ప్రారంభమవ్వడమే కాకుండా ఒక్కసారిగా తీవ్రమైన జ్వరంతో ఆయన విలవిలలాడిపోయారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో రాజేష్ శర్మ హైదరాబాద్ నుంచి అత్యవసరంగా కలకత్తాకు విమానంలో పయనమయ్యారు. అయితే, దురదృష్టవశాత్తూ ఫ్లైట్ ప్రయాణంలోనే ఆయన ఆరోగ్యం మరింత క్షీణించింది. శరీరంలోకి చేరిన విష ప్రభావం వల్ల ఫ్లైట్‌లోనే అమాంతం షుగర్ లెవెల్స్ పెరిగిపోయాయి. దీనికి తోడు శ్వాస తీసుకోవడం కూడా విపరీతంగా కష్టమవడంతో కలకత్తాలో విమానం ల్యాండ్ అవ్వగానే ఆయన్ను అత్యవసరంగా అక్కడి ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. రాజేష్ శర్మను పరీక్షించిన కలకత్తా వైద్య బృందం షాకింగ్ విషయాలు వెల్లడించింది. విషపురుగు కుట్టిన కారణంగా ఆయన పాదం నుంచి మోకాలి వరకు అత్యంత వేగంగా ఇన్‌ఫెక్షన్ పాకిపోయినట్లు వైద్యులు గుర్తించారు. జ్వరం కూడా అస్సలు తగ్గకపోవడం, అంతర్గత అవయవాలపై ఒత్తిడి పడటంతో ఆయన్ను వెంటనే ఐసీయూ (×జఖ) విభాగానికి మార్చి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం రాజేష్ శర్మ పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# అల్లు అర్జున్ సినిమాకి నో చెప్పిన "బ్లాస్ట్" బ్యూటీ..

ఐకాన్ స్టార్ "అల్లు అర్జున్" ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. పుష్పరాజ్ అంటూ ఇండియన్ సినిమా ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రెండు పార్టులుగా వచ్చిన ఈ మూవీ.. పాన్ ఇండియా లెవెల్లో భారీ హిట్ అందుకుంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లో ఘన విజయాన్ని సాధించింది. ఈ మూవీ వరల్డ్ వైడ్ గా దాదాపు 1800 కోట్లు వసూలు చేయడంతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. ప్రస్తుతం అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వస్తున్న చిత్రం 'రాకా'. ఈ మూవీని సన్ పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. దాదాపు రూ.800 కోట్ బడ్జెట్ తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ మూవీని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. చిత్రంలో దీపికా పదుకొనే హీరోయిన్ గా నటిస్తుండగా.. మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ , రష్మిక మందాన కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాపై చిత్ర పరిశ్రమలో భారీ అంచనాలు నెలకున్నాయి. కాగా ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించి ఏ చిన్న వార్త బయటికి వచ్చినా అది సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా కాస్టింగ్ గురించి దర్శకుడు అట్లీ షేర్ చేసుకున్న ఓ ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో ఓ కీలకమైన పాత్ర కోసం యంగ్ బ్యూటీ ప్రీతీ ముకుందన్‌ను సంప్రదించినట్లు అట్లీ స్వయంగా వెల్లడించారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆమె ఈ సువర్ణావకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. దీంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. అట్లీ ఏమన్నారంటే.. 'రాకా' సినిమాలో ఓ ముఖ్యమైన క్యారెక్టర్ కోసం మొదట ప్రీతీ ముకుందన్ అయితే బాగుంటుందని భావించి ఆమెను సంప్రదించామన్నారు. అయితే అప్పటికే ఆమె పలు చిత్రాలతో బిజీగా ఉండటం, 'రాకా' చిత్ర నిర్మాణ షెడ్యూల్‌కు ఆమె డేట్లు సర్దుబాటు కాకపోవడంతో ఈ కాంబినేషన్ కుదరలేదని అట్లీ స్పష్టం చేశారు. ప్రీతి ముకుందన్ చేయాల్సిన ఆ పవర్‌ఫుల్ పాత్రను ఆ తర్వాత నటి ఫెమినా జార్జ్‌కి అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.



# ప్రొడ్యూసర్‌గా కమల్ హాసన్ దూకుడు..



లోకనాయకుడు కమల్ హాసన్ ప్రస్తుతం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ దూసుకుపోతున్నారు. ఒకవైపు సినిమాలు, మరోవైపు రాజకీయ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే.. తన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై భారీ ప్రాజెక్టులను వరుసగా లైన్లో పెడుతున్నారు. టాప్ హీరోలు, స్టార్ దర్శకులతో రూపొందుతున్న ఈ చిత్రాలు ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ చర్చకు దారితీస్తున్నాయి. కమల్ హాసన్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'ధర్మన్' ఒకటి. ఇందులో సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తుండగా, దర్శకుడు అశ్వత్ మరిముత్తు ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో సిమ్రాన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. యంగ్ స్టార్ శివకార్తికేయన్ హీరోగా 'సేయోన్' అనే భారీ చిత్రాన్ని కూడా రాజ్ కమల్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి శివకుమార్ మురుగేషన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ ఘనంగా ప్రారంభమైంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రానికి భారీ బడ్జెట్ కేటాయించినట్లు సమాచారం. విడుదల తేదీతో పాటు ఇతర వివరాలను త్వరలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. భారతీయ సినీ పరిశ్రమలోనే అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా భావిస్తున్న రజనీకాంత్ – కమల్ హాసన్ మల్టీస్టారర్ కూడా సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి 'జైలర్' ఫేమ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించనున్నారు. రెడ్ జెయింట్ మూవీస్, రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. 'చిత్తా', 'వీర ధీర సూరన్' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఎస్.యూ. అరుణ్ కుమార్‌తో కూడా కమల్ హాసన్ కొత్త సినిమా చేసే దిశగా చర్చలు జరుగుతున్నాయి. అరుణ్ కుమార్ సిద్ధం చేసిన రెండు కథలను కమల్ త్వరలో విననున్నారని తెలుస్తోంది. వాటిలో ఒక కథ నచ్చితే కమల్ స్వయంగా హీరోగా నటించే అవకాశం ఉంది. లేదంటే అదే కథను రాజ్ కమల్ ఫిల్మ్స్ బ్యానర్‌పై మరో స్టార్ హీరోతో నిర్మించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇతర హీరోల సినిమాలతో పాటు కమల్ హాసన్ తన తదుపరి నటన ప్రాజెక్టులపై కూడా దృష్టి సారించారు. ప్రస్తుతం ఆయన కోసం రెండు కొత్త కథలు సిద్ధమవుతున్నాయని, వాటిలో ఒకదాన్ని త్వరలో ఫైనల్ చేయనున్నట్లు సమాచారం.

# కృతి సనన్ సంచలన ప్రకటన..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ తాజాగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి చేసిన ఓ సంచలన ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఓ పాడ్‌కాస్ట్‌లో కృతి సనన్ మాట్లాడుతూ.. తాను కొన్నేళ్ల క్రితమే తన అండాలను భద్రపరుచుకున్నట్లు బహిరంగంగా తెలపడం గమనార్హం. కృతి సనన్ తన నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా 'మిమి' షూటింగ్ సమయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ.. "ఈ విషయాన్ని నేను మొదటిసారిగా చెప్తున్నాను. నేను నా ఎగ్స్ ఫ్రీజ్ చేయించుకున్నాను. మిమి' చిత్రం కోసం నేను బరువు పెరగాల్సిన సమయంలో ఈ పని పూర్తి చేశాను. సాధారణంగా ఎగ్ ఫ్రీజింగ్ వల్ల శరీరం ఉబ్బినట్లు అవుతుంది. నేను ఎలాగూ సినిమా కోసం బరువు పెరుగుతున్నాను కాబట్టి.. అదే సరైన సమయమని



భావించాను" అని కృతి సనన్ పేర్కొన్నారు. దీని గురించి ఒకరు తనకు ముందే వివరించారని.. ఓ మహిళ తన కోసం తాను ఇచ్చుకోగలికే అద్భుతమైన కానుక అని కృతి అభిప్రాయపడిం ది. ఈ విషయంపై నెట్టింట నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కృతి సనన్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా మంది అభినందిస్తున్నారు. పెళ్లి, పిల్లలు అనే సామాజిక ఒత్తిళ్లకు లొంగిపోకుండా.. కెరీ ర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూ తన భవిష్యత్తుపై పూర్తి నియంత్రణ సాధించడమే కాకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం తెలివైన నిర్ణయం అని పేర్కొన్నారు.

# హృదయానికి హత్తుకునే ప్రేమకథ



అథర్వ, ప్రీతి ముకుందన్, కయాదు లోహర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'హృదయం మురళి' చిత్రం ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకురానుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ అవుతున్నది. ఆకాష్ భాస్కరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రను పోషించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సినిమా ఎన్నో జ్ఞాపకాలను గుర్తుచేస్తుందని, ప్రతి ఒక్కరి మనసుకు దగ్గరైన కథ ఇదని, తమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించడంతో పాటు ఓ కీలకమైన పాత్రలో కూడా నటించారని హీరో అథర్వ తెలిపారు. హృదయానికి హత్తుకునే ప్రేమకథ ఇదని ప్రీతి ముకుందన్ చెప్పింది. గతంలో 'హృదయం' ఎంత బ్లాక్‌బస్టర్ హిట్ అయిందో, అదే తరహాలో ఈ సినిమా కూడా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని మైత్రి శశి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# 'కలర్స్' స్వాతి రెండో వివాహం



కథానాయిక 'కలర్స్' స్వాతి వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. దర్శకుడు శ్రీకాంత్ నాగోతిని ఆమె రెండో వివాహం చేసుకున్నది. ఈ విషయాన్ని సోషల్‌మీడియా ద్వారా స్వాతి వెల్లడించింది. 'మంత్ ఆఫ్ మధు' సినిమాలో కలర్స్ స్వాతి నాయికగా నటించింది. ఈ సినిమా షూటింగ్ సమయంలో దర్శకుడు శ్రీకాంత్‌తో ఏర్పడిన పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని తెలిసింది. ఇప్పుడు ఈ జంట వివాహబంధంతో ఒక్కటయ్యారు. కొద్ది మంది కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో బుధవారం సంప్రదాయబద్ధంగా పెళ్లి వేడుక జరిగింది. కొత్త జంటకు పలువురు సినీ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో కేరళకు చెందిన పైలట్ వికాస్ వాసుని స్వాతి పెళ్లి చేసుకుంది. కొన్నాళ్లకే ఈ జంట విడిపోయారు. అయితే తన విడాకుల విషయంపై స్వాతి ఎక్కడా స్పందించలేదు.